RNI No : APTEL/2016/66417

సమాచార విప్లవానికి నాంది... ప్రజల పక్షపాతి

# పవర్ ఆఫ్ ఆర్టీఐ

తెలుగు మాస పత్రిక

సమాచార హక్కు చట్టం 2005

RTI is Every Citizen Right

VOLUME: 10 ISSUE : 04 MAY -2025 RS.10/- PAGES :64

RTI MONTHLY MAGAZINE



## పర్యాటకం పై జరిగిన దాడి కాదు

## భారత్ పై జరిగిన దాడి

# ఉగ్రవాదులను ఉపేక్షించం

# మట్టిలో కలిపేస్తాం




INTERNATIONAL
LABOUR DAY
1st MAY
THANK YOU FOR YOUR HARD WORK

# SR 24

# NEWS

RNI NO: APTEL/2016/66417

# POWER OF RTI

# పవర్ ఆఫ్ ఆర్.టీ.ఐ

## Telugu Monthly Magazine

VOLUME:10 ISSUE:04 MAY-2025 RS.10/- PAGES: 64

EDITOR & PUBLISHER

**PATNALA SAIKUMAR**

---------------------------------------

CHIEF EDITOR

**KOMMOJU RAMESH**

ANDHRAPRADESH & TELANGNA

Printed, Published and Owned By **PATNALA SAIKUMAR**, Plot No: 204, Mahaveer Enclave, Mahaveer Vasavi Apartment's, Vasavi Nagar, GUNTUR - 522001. Printed at: TEJA CARDS & STATIONERY (Printing & stationery suppliers) D.No:78-1-26, Thunuguntla vari Street, Lalapet, GUNTUR - 522001. GUNTUR Dist, AP.

Email:powerofrti2015@gmail.com, Cell No: 80085 66613.

RNI No : APTEL/2016/66417

సమాచార విప్లవానికి నాంది... ప్రజల పక్షపాతి

పవర్ ఆఫ్ ఆర్టీఐ

తెలుగు మాస పత్రిక | సమాచార హక్కు చట్టం 2005

RTI is Every Citizen Right

Volume:10 May - 2025 Issue:4

ఎడిటర్ పబ్లిషర్
**పి. సాయికుమార్, సెల్: 8008566613**

చీఫ్ ఎడిటర్, (ఆంధ్రప్రదేశ్,తెలంగాణ)
**కొమ్మోజు రమేష్, సెల్: 9030387776**

సబ్ ఎడిటర్ : **పి. కవిత**

లీగల్ అడ్వైసర్ (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ)
**కె. కిషోర్**

అసోసియేట్ ఎడిటర్
**కె. రాజ్యలక్ష్మి (ఉత్తరాంధ్ర)**

అసోసియేట్ ఎడిటర్
**ఏం. సతీష్ చౌదరి(కోస్తాంధ్ర)**

రీజనల్ కరస్పాండెంట్,
పవర్ ఆఫ్ ఆర్టీఐ సలహాదారు,
**కె.వసంత కుమార్ (శ్రీకాకుళం)**

కరస్పాండెంట్, లీగల్
**వై. శ్రీకృష్ణ, గుంటూరు**

# సమాజం మీద ప్రేమతో ప్రశ్నించండి, ప్రభుత్వం మీద కోపంతో కాదు

నేను ఎందుకీ మాట చెప్పానో మీకు కాస్త వివరిస్తా ఎవరు బాధ పడకండి. మనం ఒక సమాజంలో ఉన్నపుడు తప్పులు జరుగుతున్నపుడు లేదా పొర పాట్లు జరుగుతున్నపుడు ప్రభుత్వం మీద గుడ్డి నమ్మ కంతో ప్రశ్నించకుండా ఉంటె చాల తప్పు చేస్తున్నట్లు. మన భవిష్యతుకి మనమే తూట్లు పొడుచుకున్నట్లే. కానీ అదే మనం సందర్భం వచ్చింది అని దొరికింది కదా అవకాశం అని ఒక పార్టీ అధినాయకుడి మెప్పు కోసమో లేదా ఒక మతం ప్రజల సానుభూతి కోసమో తప్పులు దొర్లినపుడు ఏకేద్దాం అని ముందుకొచ్చే కుహనా సమాజ ప్రేమ మనకు నిష్ప్రయోజనం. ప్రజా స్వామ్యంలో గుడ్డి నమ్మకం, సందర్భనుసారంగా స్పందించే వారి వలన మరియు ఎవరిదో మెప్పు సానుభూతి పొందడానికి ప్రశ్నించే వారి మూలంగా ఎటువంటి ప్రయోజనం మన సమాజానికి ఉండదు. మనం అనుకునే లేదా కోరుకునేటువంటి సుందర సమాజం నిర్మించలేము. ఎందుకంటే వీరు అవకాశ వాద రాజకీయాలు చేస్తుంటారు. వీరి స్పందనలో చిత్తశుద్ధి లోపిస్తుంది. సమాజ హిత కాంక్ష కరువ డుతుంది. దొరికింది అవకాశం మన మతంలో ఉన్న మంచిని లేదా మా గ్రంథంలో ఉన్న నీతిని వీడియో లు చేసేద్దాం లైక్ లకు లేదా షేర్లకు ప్రచార యావకి ముహూర్తం పెడతారు. ఒకవేళ నీ మతం నీ గ్రంథం చెబితే నీవు నిత్యం ఆ చెడు పై ఎందుకు పోరాడ లేదు? కనీసం అది ప్రజలకు దూరం చేయడానికి ఎందుకు అవగాహనా కల్పించలేదు? ఎందుకంటే అప్పుడు దాని వలన నీకు నీ పార్టీకి లేదా నీ పోస్టుకి పెద్దగా ప్రచరం దొరకదు కాబట్టి. అదే నీలో సమాజ సంస్కరణ అనేది నీ జీవితంలో ఒక భాగం అయిపోయి ఉన్నట్లయితే...! నీకు సందర్భంతో పని లేదు, నువ్వొక దిక్సూచిగా పొంచి ఉన్న ప్రమాదానికి హెచ్చరిక చేసే జనోద్ధారకుడిగా ప్రజలకు పరిచయం అవుతావు. ఒకసారి నీ మాట నమ్ముకున్న ప్రమాదం వచ్చినపుడు నిన్ను తప్పకుండ తలుస్తారు, రెండవ సారి నీ హెచ్చరికకు బలాన్ని చేకూరుస్తారు. అలా నీ మాటకు గౌరవం నీ మతానికో పార్టీకో అభిమానం చూపుతారు. ఇటువంటి నిర్మాణాత్మ కమైన విమర్శలు ప్రశ్నలు వేస్తె నీతో చాలమంది కలిసి వస్తారు. అప్పుడు నువ్వు కోరే సమాజం నీ ముందు ఉంటూంది. నిజాయితీగా నీ ఉద్యమాన్ని సమాజం కోసం చేస్తున్నావని ప్రజలు నిన్ను కూడా గుర్తిస్తారు.

✍పవర్ ఆఫ్ ఆర్టీఐ.సాయికుమార్

# విషయ సూచిక


సమాచార హక్కు చట్టం 2005 6
శ్రమ చేద్దాం శ్రమను గుర్తిద్దాం. మేడే శీర్షిక 17
హనుమాన్ శోభయాత్ర 19
ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన కామన్ డిపి 21
ఏసీబీ దాడులు 22
ప్రజా రవాణా డిపార్ట్మెంట్ డిమాండ్లు పరిష్కరించాలి - ఎన్ఎంయు 24
అనుమతులేని పెయిన్ కిల్లర్స్ పై కేంద్రం నిషేధం 25
పిల్లల పెంపకం ఎలా ఉండాలి పెరియర్ రామస్వామి 27
ప్రహల్గాం ఉగ్రదాడిపై ప్రపంచ దౌత్య వేత్తలకు భారత్ పిలుపు 28
ముష్కరుల వేట రంగంలోకి దిగిన మోడీ టీం 29
పాకిస్తాన్ పై భారతదేశం 5 పాయింట్లు చర్య 30
కేంద్రం విడుదల చేసిన పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన వ్యక్తుల జాబితా 31
అసలు సింధూ జలాల ఒప్పందం అంటే ఏమిటి 32
ఉగ్రవాదులకు మోడీ స్ట్రాంగ్ వార్నింగ్ 34
ప్రతి భారతీయుడు భారత రాజ్యాంగం గురించి తెలుసుకోవాలి 35
కాకినాడ జిల్లా వార్తలు 38
అనకాపల్లి జిల్లా వార్తలు 41
విజయవాడ జిల్లా వార్తలు 44
విశాఖపట్నం జిల్లా వార్తలు 46
గుంటూరు జిల్లా 47
ట్రాఫిక్ నియమాలను పాటించండి ప్రాణాలను కాపాడుకోండి 50
భారత్ విజయవంతంగా సీస్కిమ్మింగ్ పరీక్ష 51
సమాచార హక్కు చట్టం సెక్షన్ 6 దరఖాస్తు ఫారం 52
సమాచార హక్కు చట్టం సెక్షన్ 19(1) దరఖాస్తు ఫారం 53
సమాచార హక్కు చట్టం సెక్షన్ 19(3) దరఖాస్తు ఫారం 54
సమాచార హక్కు చట్టం సెక్షన్ 6(1) దరఖాస్తు పై అధికారులు చేపట్టిన రోజువారి చర్యలు 55
సమాచార హక్కు చట్టం రికార్డులు తనిఖీ / పరిశీలన కొరకు దరఖాస్తు ఫారం 56
పిల్లల ప్రపంచం (వేమన పద్యాలు సుమతి పద్యాలు) 57
పిల్లలు ప్రపంచం (ఛాయాచిత్రాలు మెదడుకు మేత ) 58
ఎలుగుబంటి మరియు బర్రెల నీతి కథ 59
భర్త పాకిస్తాన్ భార్య భారత్ అనుమతిస్తే పాకిస్తాన్ పోతా 60
ఉగ్రదాడిలో చనిపోయిన విశాఖ వాసి చంద్రమౌళి పాడే మోసిన అనకాపల్లి ఎంపీ 61
పేదరిక నిర్మూలనే P4 ముఖ్య ఉద్దేశం 62

# సమాచార హక్కు చట్టం - 2005

**సమాచార హక్కు చట్టం - 2005**
**2005 మే 11న లోక్ సభ ఆమోదించిన రీతిలో**

ప్రతి అధికారయంత్రాంగంలో పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడం కోసం, అధికార యంత్రాంగాల అదుపులో ఉన్న' సమాచారాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకూ, పౌరులకున్న సమాచార హక్కును చట్టబద్ధం చేయడం కోసం, కేంద్రసమాచార కమిషన్ను నెలకొల్పడం కోసం సంబంధిత ఇతర అంశాల కోసం ఉద్దేశించినది ఈ చట్టం-భారత రాజ్యాంగం గణతంత్ర ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పింది. ప్రజాస్వామ్యం సవ్యంగా పనిచేయాలన్నా అవినీతిని అరికట్టాలన్నా ప్రభుత్వాలూ, వాటి అంగాలూ ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నా ప్రజాస్వామ్యంలోని పౌరులకు విషయ పరిజ్ఞానం ఉండడం, సమాచారంలో పారదర్శకత చాలా ముఖ్యం. అయితే సమాచారాన్ని బహిర్గతం చేయడం అన్నది ఆచరణ దగ్గరకు వచ్చేసరికి ప్రభుత్వ కార్యక్రమాల సమర్థత పరిమిత ద్రవ్యవనరుల సమర్థ వినియోగం, సున్నిత సమాచారం గోప్యతను కాపాడడం వంటి ప్రజాప్రయోజనాలాలకు విరుద్ధంగా మారే అవకాశం ఉంది. అందువల్ల సమాచార హక్కు అన్న ప్రజాస్వామ్య ఆశయానికి పెద్దపీట వేసే క్రమంలో ఈ వైరుధ్యాలను తొలగించాల్సిన అవసరం ఉంది. కాబట్టి, పౌరులు కోరే సమాచారాన్ని వారికి అందించే విధానం రూపొందించాల్సి ఉంది.

ఈ కింద రూపొందించిన విధానానికి భారత రిపబ్లిక్ 58వ సంవత్సరంలో పార్లమెంట్ చట్ట రూపం ఇచ్చింది.

## <u>ఛాప్టర్ I</u>

**ప్రాథమిక అంశాలు**

1. (1) ఈ చట్టాన్ని సమాచార హక్కు చట్టం 2005 గా వ్యవహరించవచ్చు.
(2) జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం మినహా దేశమంతటికీ ఈ చట్టం వర్తిస్తుంది.
(3) సెక్షన్ 4లోని సబ్ సెక్షన్ (1), సెక్షన్ 5 లోని సబ్ సెక్షన్ (1), (2) 755 12. 13. 15. 16. 24. 27. 28 అమలులోకి వస్తాయి. చట్టంలోని ఇతర నిబంధనలు దీనికి చట్టరూపం వచ్చిన 120వ రోజున అమలులోకి వస్తాయి.

**2. ఈ చట్టంలో, సందర్భానుసారం ఏమయినా మార్పులు ఉంటే తప్ప,**

(ఎ) సముచిత ప్రభుత్వం" అనగా (1) కేంద్రప్రభుత్వం గానీ, కేంద్రపాలిత ప్రభుత్వాలు స్థాపించిన నెలకొల్సిన లేక వాటి నియంత్రణలో ఉన్న లేక ప్రత్యక్ష్యంగానో, పరోక్షంగానో ఆ ప్రభుత్వాల నుండి గణనీయంగా నిధులు అందుతున్న అధికార యంత్రాంగాలు, కేంద్ర ప్రభుత్వం (ii) పైన చెప్పిన విధంగా రాష్ట్రప్రభుత్వానికి సంబంధించిన అధికార యంత్రాంగాలు, రాష్ట్రప్రభుత్వం.
(బి) 'కేంద్ర సమాచార కమిషన్" అనగా సెక్షన్ 12లోని సబ్ సెక్షన్
(1) కింద ఏర్పాటయ్యే కేంద్ర సమాచార కమిషన్.
(సి) కేంద్ర పౌర సమాచార అధికారి అనగా సెక్షన్ 5 లోని సబ్సెక్షన్ (1) కింద నియమితులయ్యే కేంద్ర పౌర సమాచార అధికారి. అదే సెక్షన్ లోని సబ్ సెక్షన్ (2) కింద నియమితులయ్యే కేంద్ర సహాయ సమాచార అధికారి కూడా ఈ కోవకే చెందుతారు.

(డి) "ప్రధాన సమాచార కమీషనర్" "సమాచార కమీషనర్" అనగా సెక్షన్ 12లోని సబ్ సెక్షన్ (3) కింద నియమితులయ్యే ప్రధాన సమాచార కమిషనర్, సమాచార కమిషనర్.

(ఇ) సమర్ధాధికారి' అనగా

(i) లోక్ సభ రాష్ట్ర శాసనసభ, కేంద్ర పాలిత ప్రాంత శాసనసభలకు సంబంధించిన స్పీకర్ రాజ్యసభ రాష్ట్ర విధాన మండలులకు సంబంధించి చైర్మన్

(ii) సుప్రీంకోర్టుకు సంబంధించి భారత ప్రధాన న్యాయమూర్తి'

(iii) హైకోర్టు కు సంబంధించి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి,

( (iv) రాజ్యాంగం ప్రకారం, రాజ్యాంగం కింద ఏర్పాటయిన ఇతర యంత్రాంగాలకు సంబంధించి రాష్ట్రపతి లేక గవర్నర్

(v) రాజ్యాంగంలోని ఆర్టికల్ 239 కింద నియమితులైన అడ్మినిస్ట్రేటర్

(ఎఫ్) "సమాచారం" అనగా రికార్డులు, పత్రాలు, మెమోలు, ఈ మెయిళ్ళు, అభిప్రాయాలు, సలహాలు, పత్రికా ప్రకటనలు, సర్క్యులర్లు ఉత్తర్వులు, బాగ్ బుక్స్, కాంట్రాక్టులు, నివేదికలు, పేపర్లు, శాంపిళ్లు, మోడళ్ళు డేటా సహా ఎలక్ట్రానిక్ రూపంతో పాటు ఏ రూపంలో నయినా ఉన్న సమాచారం. అమలులో ఉన్న మరో చట్ట ప్రకార మయినా ప్రభుత్వ యంత్రాంగం

సంపాదించదగిన ఏ ప్రైవేటు సంస్థకు సంబంధించిన సమాచారమయినా ఈ చట్టం ప్రకారం సమాచారమే.

(జి) "నిర్ణీత" అనగా ఈ చట్టం కింద రూపొందిన రూల్స్ ప్రకారం ప్రభుత్వం గానీ, సమర్ధాధికారి గానీ నిర్ణయించిన విధంగా

(హెచ్) అధికార యంత్రాంగం అనగా ఈ కింది పద్ధతులలో ఏర్పాటయిన ప్రభుత్వ స్వపరిపాలనా సంస్థలు

(ఎ) రాజ్యాంగం కింద లేదా రాజ్యాంగం ద్వారా

(బి) పార్లమెంట్ రూపొందించిన ఏ చట్టం ప్రకారమయినా

(సి) రాష్ట్రశాసన సభలు రూపొందించిన మరే చట్టం ప్రకారమయినా

(డి) సముచిత ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ లేదా ఉత్తర్వు ద్వారా

(i) సముచిత ప్రభుత్వ సొంతమయిన, నియంత్రణలోవున్న లేదా. గణనీయంగా నిధులు పొందుతున్న సంస్థలు

(ii) ప్రత్యక్షంగానో, పరోక్షంగానో సముచిత ప్రభుత్వంనుండి గణనీయంగా నిధులు అందుకుంటున్న ప్రభుత్వేతర సంస్థలు కూడా అధికార యంత్రాంగం కిందకే వస్తాయి.

(ఐ) రికార్డు' అనగా

(ఎ) ఏదైనా పత్రం, రాతప్రతి, ఫైలు

(బి) ఏదైనా మైక్రో ఫిల్ము మైక్రోఫిష్ (ఫైలు చేయడానికి వీలయిన మైక్రోఫిల్ము), పత్రం ఫాక్సిమిలి ప్రతి.

(సి) ఆలాంటి మైక్రోఫిల్ముల నుంచి తీసిన చిత్రం లేక చిత్రాలు (ఆడే సైజులో గానీ, పెద్దవిగా చేసిగానీ)

(డి) కంప్యూటర్ మరేదైనా పరికరం ద్వారా ఉత్పత్తి అయ్యే సమాచారం సంపత్తి

(జె) "సమాచార హక్కు' అనగా ఏ అధికార యంత్రాంగం నియంత్రణ కింద ఉన్న సమాచారాన్నయినా ఈ చట్టం కింద పొందగలిగే హక్కు. (1) పనులనూ, పత్రాలనూ, రికార్డులను తనిఖీ చేసే హక్కు

(ii) రికార్డుల్లో ఉన్న సమాచారాన్ని ఎత్తి రాసుకోవడం, వాటి నకలులు, సర్టిఫైడ్ కాపీలు తీసుకోవడం (iii) సమాచార సంపత్తి సర్టిఫైడ్ శాంపిళ్ళు తీసుకోవడం (iv) డిస్కెట్లు, ఫ్లాపీలు, టేపులు, వీడియో కాసెట్లు రూపంలో లేక మరే విధమైన ఎలక్ట్రానిక్ రూపంలో ఉన్న సమాచారాన్ని పొందడం అలాంటి సమాచారం కంప్యూటర్లోగానీ, మరో పరికరంలో గానీ నిక్షిప్తమై ఉంటే ప్రింట్ అవుట్ల ద్వారా దానిని పొందడం ఈ హక్కులో భాగం.

(కె) "రాష్ట్ర సమాచార కమిషన్' అనగా సెక్షన్ 15 లోని సబ్ సెక్షన్ (1) కింద ఏర్పాటయ్యే రాష్ట్ర సమాచార కమిషన్.

(ఎల్) -రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్', 'రాష్ట్ర సమాచార కమిషనర్" అనగా సెక్షన్ 15 లోని సబ్ సెక్షన్ (3) కింద నియమితులయ్యే రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్, సమాచార కమిషనర్.

(ఎమ్) 'రాష్ట్ర పౌర సమాచార అధికారి- అనగా సెక్షన్ 5 లోని సజ్ సెక్షన్ (1) కింద నియమితులయ్యే రాష్ట్ర పౌర సమాచార అధికారి, అదే సెక్షన్ లోని సబ్ సెక్షన్ (2) కింద నియమితులయ్యే రాష్ట్ర సహాయ సమాచార అధికారి కూడా ఈ కోవకే చెందుతారు.

(ఎన్) తృతీయ పక్షం అనగా అధికార యంత్రాంగం సహా సమాచారం కోసం అభ్యర్థించే పౌరుడు కాక ఇతర వ్యక్తి ఎవరైనా.

## ఛాప్టర్ II

**సమాచార హక్కు, అధికార యంత్రాంగాల విధులు**

---

**3. ఈ చట్టంలోని నిబంధనల ప్రకారం పౌరులందరికీ సమాచారాన్ని పొందే హక్కు ఉంది.**

---

**4. (1) ప్రతి అధికార యంత్రాంగమూ**

**(ఎ)** ఈ చట్టం ప్రకారం సమాచార హక్కు అమలయ్యేందుకు వీలైన రీతిలో తమ దగ్గరున్న అన్ని రికార్డులనూ పట్టికలు, పద సూచికలతో నిర్వహించాలి. కంప్యూటర్ లీకి ఎక్కించదగిన అన్ని రికార్డులలోని సమాచారం అందుబాటులీ ఉండేందుకు వీలుగా, వనరుల లభ్యతపై ఆధారపడి సహేతుకమైన కాలపరిమితి లోపు
ఆ రికార్డులలోని సమాచారాన్ని దేశవ్యాపిత నెట్వర్క్ లో ఎక్కించేందుకు చర్యలు తీసుకోవాలి.

**(బి)** చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత 120 రోజుల్లోగా కింది వాటిని ప్రచురించాలి.

(i) ఆ అధికార యంత్రాంగానికి సంబంధించిన వివరాలు, పనులు, విధులు

(ii) దాని అధికారులు, ఉద్యోగులకున్న అధికారాలు, విధులు

(iii) పర్యవేక్షణ, జవాబుదారీతనానికి సంబంధించిన మార్గాలతోపాటు, నిర్ణయ ప్రక్రియలో అనుసరించే విధానాలు,

(iv) కార్యనిర్వహణలో పాటించే పద్ధతులు

(v) దాని దగ్గర వున్న. లేక నియంత్రణలో ఉన్న లేదా కార్యనిర్వహణలో దాని ఉద్యోగులు పాటించే నియమ నిబంధనలు, ఆదేశాలు, మాన్యువళ్లు, రికార్డులూ,

(vi) దాని దగ్గర ఉన్న లేక నియంత్రణలో ఉన్న పత్రాల రకాలకు సంబంధించిన ప్రకటన.

(vii) దాని విధానాల రూపకల్పన కోసం లేక వాటి అమలుకకోసం, పౌరులతో సంప్రదింపులు జరిపేందుకు లేక వారి ప్రాతినిధ్యం స్వీకరించేందుకు ఏదైనా పద్ధతి ఉన్నట్లయితే ఆ వివరాలు

(viii) దానిలో భాగంగా గానీ, సలహాలు ఇచ్చేందుకు గానీ ఇద్దరు లేక అంతకన్నా ఎక్కువమంది సభ్యులతో బోర్డులు, కౌన్సిళ్లు, ఇతర సంస్థలు ఏర్పాటై ఉంటే వాటి వివరాల ప్రకటన: వీటన్నింటి సమావేశాలకు ప్రజలను అనుమతిస్తున్నదీ లేనిదీ; ఆ సమావేశాల వివరాలు ప్రజలకు అందుబాటులో ఉన్నదీ లేనిదీ,

(ix) దాని అధికారులు, ఉద్యోగుల సమాచార సంపుటం

(x) దాని అధికారులు, ఉద్యోగులు పొందే నెలవారీ వేతనం, నిబంధనల ప్రకారం ఉన్న పరిహారం చెల్లింపు వ్యవస్థ వివరాలు,

(xi) అన్ని ప్రణాళికలు, ప్రతిపాదిత వ్యయాలు, జరిపిన చెల్లింపుల వివరాలు, విడివిడిగా పేర్కొంటూ, దాని కింద ఉన్న అన్ని ఏజెన్సీలకూ కేటాయించిన బడ్జెట్ వివరాలు.

(xii) సబ్సిడీ పథకాల అమలు తీరు వాటికి కేటాయించిన నిధులు, ఆ పథకాల లబ్దిదారుల వివరాలు

(xiii) అది మంజూరు చేసే రాయితీలు, పర్మిట్లు, అనుమతులు, పొందిన వారి వివరాలు.

(xiv) అందుబాటులో ఉన్న/నియంత్రణలో ఉన్న సమాచారాన్ని ఎలక్ట్రానిక్ రూపంలో కుదించిఉంటే... ఆ వివరాలు

(xv) ప్రజల కోసం ఏదైనా గ్రంథాలయ లేక పఠనాలయం. నిర్వహిస్తూ ఉండి ఉంటే వాటి పనివేళలలతో పాటు, సమాచారం పొందేందుకు ప్రజలకున్న సదుపాయాల వివరాలు.

(xvi) పౌర సమాచార అధికారుల పేర్లు హోదాలు, ఇతర వివరాలు.

(xvii) నిర్ణయించిన తీరుగా ఇతర సమాచారం ఏదైనా, ఆ తర్వాత ఏడాదికోసారి ఈ సమాచారం అంతటినీ సరిచేసి కొత్తగా ఇవ్వడం.

**(సి)** ముఖ్యమైన విధానాలను రూపొందించేటప్పుడు గానీ, ప్రజలపై ప్రభావం చూపే నిర్ణయాలను ప్రకటించేటప్పుడు గానీ వాటికి సంబంధించిన అన్ని వాస్తవాలను ప్రచురించాలి.

**(డి)** పాలనాపరమైన లేక అర్ధన్యాయ (క్వాసీ జ్యూడీషియల్) నిర్ణయాలకు గల కారణాలేమిటోల నిర్ణయాల ప్రభావాలకు లోనయ్యే వ్యక్తులకు వివరించాలి.

(2) సమాచారాన్ని పొందడం కోసం ప్రజలు వీలైనంత తక్కువగా ఈ చట్టాన్ని ఆశ్రయించేట్లు చూడడం కోసం సబ్ సెక్షన్ (1)లోని క్లాజ్ (బి) నిర్దేశిస్తున్న రీతిగా, ఎవరూ కోరకుండానే వీలైనంత ఎక్కువసమాచారాన్ని ఇంటర్నెట్ తో సహా వివిధ ప్రసార సాధనాల ద్వారా క్రమానుగతంగా ప్రజలకు అందించేందుకు కృషి చేయాలి.

(3) సబ్ సెక్షన్ (1) నిర్దేశిస్తున్న విధంగా వ్యవహరించేటప్పుడు, ప్రతి సమాచారాన్ని ప్రజలకు తేలికగా అందుబాటులో ఉండే రూపంలో, రీతిలో విస్తృతంగా వ్యాప్తి చేయాలి.

(4) అన్ని రకాల సమాచారాలను వ్యాప్తి చేసేటప్పుడు... ఉచితంగా లేదా ఎంత చౌకగా ఆ పని చేయగలం, స్థానికంగా వాడుకలో ఉన్న భాష సమాచార వ్యాప్తికి స్థానికంగా బాగా ఉపకరించే పద్ధతులు, సమాచారం తేలికగా, వీలైనంతవరకూ ఎలక్ట్రానిక్ రూపంలో కేంద్ర పౌర సమాచార అధికారికి/ రాష్ట్ర పౌర సమాచార అధికారికి అందుబాటులో ఉండటం, రుసుము, లేక /ప్రసార మాధ్యమాల వ్యయం, లేక ప్రచురణ వ్యయం అందుబాటులో ఉండటం వంటి విషయాలను పరిగణనలోకి తీసుకోవాలి.

**వివరణ:** సబ్ సెక్షన్లు (3), (4) కు సంబంధించి వ్యాప్తి చేయడం అంటే నోటీసు బోర్డులు, వార్తా పత్రికలు బహిరంగ ప్రకటనలు, మీడియా ప్రసారాలు, ఇంటర్నెట్ లేక అధికార యంత్రాంగం కార్యాలయాలను తనిఖీ చేయడం సహా ఇతర మార్గాల ద్వారా సమాచారాన్ని ప్రజలకు చేరవేయడం,

---

**5.** (1). ఈ చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత 100 రోజుల్లోగా ప్రతి అధికార యంత్రాంగమూ, ఈ చట్టం కింద సమాచారాన్ని కోరేవారికి ఆ సమాచారాన్ని అందించడం కోసం అన్నిపాలనా యూనిట్లు లేక కార్యాలయాల్లో ఎంతమంది అవసరమో అంతమంది కేంద్ర పౌర సమాచార అధికారులను లేక రాష్ట్ర పౌర సమాచార అధికారులను నియమించాలి.

(2) సబ్ సెక్షన్ (1) లోని నిబంధనలకు విరుద్ధం కాని రీతిలో ఈచట్టం అమలులోకి వచ్చిన తర్వాత వందరోజులలోగా ప్రతి అధికారయంత్రాంగమూ ప్రతి సబ్ డివిజన్ స్థాయిల లేక ఇతర జిల్లా విభాగాల స్థాయిలో సమాచారం కోరుతూ వచ్చే దరఖాస్తులను లేక అప్పీళ్లనుస్వీకరించడానికి ఒకరిని కేంద్ర పౌరసమాచార సహాయ అధికారిగా లేక రాష్ట్ర పౌర సమాచార సహాయ అధికారిగా నియమించాలి. అలా స్వీకరించిన దరఖాస్తులను లేక అప్పీళ్లను ఆ

అధికారులు వెంటనే కేంద్రపౌరసమాచార సహాయ అధికారిగా లేక రాష్ట్ర పౌర సమాచార అధికారికి లేక సెక్షన్ 10లోని సబ్ సెక్షన్ (1) కింద నిర్దిష్టపరిచిన సీనియర్ అధికారికి లేక కేంద్రసమాచార కమిషన్ కు లేక రాష్ట్రసమాచార కమిషన్ కు పంపాలి సమాచారం కోసం దరఖాస్తును లేక అప్పీలునూ కేంద్రపౌరసమాచార సహాయ అధికారికి లేక రాష్ట్ర పౌరసమాచార సహాయ అధికారికీ అందించిన పక్షంలో దానికి జవాబు ఇచ్చేందుకు సెక్షన్ 7 లోని సబ్ సెక్షన్ (1) కింద నిర్ణయించిన కాలపరిమితికి అయిదు రోజులు కలపాల్సి ఉంటుంది.

(3) సమాచారం కోసం వచ్చిన ప్రతి అభ్యర్థననూ ప్రతి కేంద్ర పౌర సమాచార అధికారి లేక ప్రతి రాష్ట్ర పౌర సమాచార అధికారి పరిశీలించాలి. సమాచారం కోరుతున్న వ్యక్తులకు సహేతుకమైన స్థాయివరకూ సహకారం అందించాలి.

(4) కేంద్ర పౌర సమాచార అధికారి లేక ప్రతి రాష్ట్ర పౌర సమాచార అధికారి తమ సక్రమ విధి నిర్వహణకు అవసరం అని భావించిన పక్షంలో మరే ఇతర అధికారి సహకారాన్నయినా కోరవచ్చు.

(5) సబ్ సెక్షన్ (4) కింద కేంద్ర పౌర సమాచార అధికారి లేక ప్రతి రాష్ట్ర పౌర సమాచార అధికారి ఇతర అధికారుల సహకారాన్ని కోరినప్పుడు ఆ అధికారులు ఆ కోరిన సహకారాన్ని అందించాలి. అటువంటి సందర్భాలలో ఈ చట్టంలోని నిబంధనల ఉల్లంఘున కిందకు రాకుండా ఉండేందుకు ఆసహకారం అందించే అధికారులను కేంద్ర పౌర సమాచార అధికారి, లేక ప్రతి రాష్ట్ర పౌర సమాచార అధికారి గా పరిగణిస్తారు.

---

**6)** (1) ఈ చట్టం కింద సమాచారాన్ని కోరదల్చుకున్న వారు ఇంగ్లీషులో లేక హిందీలో లేక స్థానిక అధికార భాషలో రాతపూర్వకంగా లేక ఎలక్ట్రానిక్ రూపంలో నిర్ణీత రుసుంతోపాటు తమ అభ్యర్థనను కింది వారికి పంపించాల్సి ఉంటుంది. (ఎ) కేంద్ర పౌర సమాచార అధికారికి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారికి లేదా సంబంధిత అధికార యంత్రాంగానికి, (బి) తాము కోరుకున్న సమాచారం వివరాలను పేర్కొంటూ కేంద్ర పౌర సమాచార అధికారికీ లేక పతి రాష పౌర సమాచార పంపించి.. అలా పంపినవిషయాన్ని దరఖాస్తుదారునికి తెలియజేయాలి. ఆ దరఖాస్తును పంపడం వీలైనంత త్వరగా జరగాలి. ఆది దరఖాస్తు అందుకున్ననాటి నుంచి అయిదు రోజులు మించకూడదు.

---

**7.** (1) సెక్షన్ 6 కింద సమాచారం కోసం ఒక అభ్యర్థన అందినప్పుడు కేంద్ర పౌర సమాచార అధికారి లేక ప్రతి రాష్ట్ర పౌర సమాచార అధికారి సెక్షన్ 5 లోని సబ్ సెక్షన్ (2) సెక్షన్ 6లోని సబ్ సెక్షన్ (3) నిబంధనలకు సంబంధించి వీలయినంత త్వరగా, అభ్యర్థన అందిననాటినుంచి 30 రోజులలోపు నిర్ణయించిన రుసుము చెల్లించిన దరఖాస్తుదారునికి ఆ సమాచారం అందించాలి. లేదా సెక్షన్లు 8, 9 నిర్దేశిస్తున్న కారణాల ప్రకారం అభ్యర్థనను తిరస్కరిస్తున్నట్లు తెలియజేయాలి. దరఖాస్తుదారుడు కోరిన సమాచారం ఓ వ్యక్తి ప్రాణానికి లేక స్వేచ్ఛకు సంబంధించినదయితే దరఖాస్తు అందిన 48 గంటలలోపు ఆ సమాచారం అందించాలి.

(2) సబ్ సెక్షన్ (1)లో నిర్దేశించిన కాలపరిమితిలోపు కేంద్ర పౌర సమాచార అధికారి లేక ప్రతి రాష్ట్ర పౌర సమాచార అధికారి సమాచారం కోసం అందించిన అభ్యర్థనపై నిర్ణయం ప్రకటించక పోయినట్లయితే ఆ అభ్యర్థనను కేంద్ర పౌర సమాచార అధికార్ లేక ప్రతి రాష్ట్ర పౌర సమాచార అధికారి తిరస్కరించినట్లు లెక్క.

(3) సమాచారాన్ని అందించడానికి అయ్యే ఖర్చుకోసం మరికొంత రుసుము వసూలు చేసి ఆ సమాచారం అందించాలని కేంద్ర పౌర సమాచార అధికారి లేక ప్రతి రాష్ట్ర పౌర సమాచార అధికారి

నిర్ణయించినట్లయితే. ఆ రుసుమును చెల్లించాల్సిందిగా కోరుతూ సంబంధిత దరఖాస్తుదారునికి కబురు పంపాలి ఆ కబురులో:

(ఎ) దరఖాస్తుదారు కోరిన సమాచారం అందించేందుకు చెల్లించాల్సిన మరికొంత రుసుము వివరాలు ఉండాలి. సబ్ సెక్షన్

(1) కింద నిర్ణయించిన రుసుము లెక్క ప్రకారం మొత్తం రుసుము ఏ విధంగా లెక్క వేసిందీ తెలియజెపుతూ ఆ రుసుము డిపాజిట్ చెయ్యాల్సిందిగా కోరాలి. కబురు పంపిన రోజు నుంచి రుసుము డిపాజిట్ అయ్యే రోజు వరకూ పట్టిన వ్యవధిని సబ్ సెక్షన్ (1)లో పేర్కొన్న 30 రోజుల కాలపరిమితి నుంచి మినహాయించాలి.

(బి) రుసుముకు సంబంధించిన నిర్ణయం, సమాచారం అందించే పద్ధతి, పునఃపరిశీలనను కోరేందుకు దరఖాస్తుదారుకు ఉన్న హక్కును, అందుకు ఉన్న కాలపరిమితినీ, అనుసరించాల్సిన పద్ధతులనూ, అప్పీలు ఎవరిముందు దాఖలు చేయాలో ఆ వివరాలను కూడా తెలియజెప్పాలి.

(4) ఈ చట్టం కింద ఒక రికార్డును గానీ, అందులో భాగాన్ని కానీ దరఖాస్తుదారుకు చూపించాల్సి వచ్చినప్పుడు, ఆ దరఖాస్తుదారుకు అంగవైకల్యం ఉన్నపుడు, ఆ వ్యక్తి ఆ సమాచారాన్ని పొందేవిధంగా కేంద్ర పౌర సమాచార అధికారి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారి ఆ వ్యక్తి ఆ సమాచారాన్ని పొందే విధంగా తనిఖీ చేసుకునేందుకు తగిన విధంగా సహాయం చేయాలి.

(5) సమాచారాన్ని అచ్చు రూపంలోనో, ఎలక్ట్రానిక్ రూపంలోనో అందించాల్సినప్పుడు దానికి నిర్ణయించిన రుసుమును సబ్ సెక్షను 6)కు లోబడి, దరఖాస్తుదారు చెల్లించాలి. సెక్షన్ 6లోని సబ్ సెక్షన్ (

(1), (7) లోని సబ్ సెక్షన్లు (1) (5) నిబంధనల ప్రకారం అనిర్ణయించిన రుసుము సహేతుకంగా ఉండాలి. సముచిత ప్రభుత్వం నిర్ణయించిన దాని ప్రకారం దారిద్య్రరేఖకు దిగువన ఉన్నవారి నుంచి ఎలాంటిరుసుము వసూలు చేయరాదు.

(6) సబ్ సెక్షన్ (1)లో నిర్దేశించిన కాల పరిమితిలోపు సమాచారం ఇవ్వడంలో అధికార యంత్రాంగం విఫలమయిన సందర్భంలో సబ్ సెక్షన్ (5) లో ఉన్న ఏ మాటతోనూ నిమిత్తం లేకుండా దరఖాస్తుదారుకు ఆ సమాచారం ఉచితంగా అందించాలి.

(7) సబ్ సెక్షన్ (1) కింద కేంద్ర పౌర సమాచార అధికారి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారి ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు. సెక్షన్ 11 కింద తృతీయ పక్షంసమర్పించిన వాదనను పరిగణనలోకి తీసుకోవాలి.

(8) సబ్ సెక్షన్ (1) కింద ఒక దరఖాస్తును తిరస్కరించిన పక్షంలో కేంద్ర పౌర సమాచార అధికారి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారి దరఖాస్తుదారునకు ఈ కింది విషయాలు తెలియజెప్పాలి.

(i) అభ్యర్థనను తిరస్కరించడానికి గల కారణాలు (ii) తిరస్కరణపై అప్పీలు చేసుకునేందుకు ఉన్న కాలపరిమితి. (iii) అప్పీలు విచారించే అధికారి వివరాలు

(9) అధికార యంత్రాంగం వనరులు చాలా ఎక్కువ స్థాయిలో ఖర్చయ్యే సందర్భంలోనూ, ఆ రికార్డు భద్రత రక్షణ ప్రమాదంలోపడుతుందన్న సందర్భంలో తప్ప దరఖాస్తుదారు అడిగిన రూపంలోనే సమాచారం ఇవ్వాలి.

**8.** (1) ఈ చట్టంతో సంబంధం లేకుండా ఈ కింది సమాచారాలను పౌరులకు అందించనక్కర్లేదు.

(ఎ) భారతదేశ సార్వభౌమాధికారం, సమగ్రతలపై ప్రభావం చూపించే సమాచారం, దేశ భద్రత, వ్యూహాత్మక, వైజ్ఞానిక ఆర్థికప్రయోజనాలపై, విదేశీ సంబంధాలపై ప్రతికూల ప్రభావం చూపించే సమాచారం. ఏదైనా నేరాన్ని ప్రేరేపించే సమాచారం.

(బి) ఫలానా సమాచారాన్ని ప్రకటించకూడదని ఏదైనా న్యాయస్థానం లేదా ట్రిబ్యునల్ ఆదేశించే ఉన్న పక్షంలో అలాంటి సమాచారం. సమాచార ప్రకటన కోర్టు ధిక్కారణ కిందకు వస్తుందనుకుంటే అలాంటి సమాచారం

(సి) సమాచారం వెల్లడి పార్లమెంట్, రాష్ట్ర శాసనసభ హక్కులను ఉల్లంఘించేదయితే అలాంటి సమాచారం.

(డి) వాణిజ్యపరమైన గోప్యత, వ్యాపార రహస్యాలు, మేథోసంపత్తికి సంబంధించిన సమాచారం, సమాచార వెల్లడి వల్ల పోటీరంగంలోతృతీయ పక్షానికి హాని కలిగేట్లయితే అలాంటి సమాచారం. విశాల ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ తరహా సమాచారాలను వెల్లడిచేయాల్సిందేనని సమర్ధాధికారి భావించిన పక్షంలో మాత్రం వెల్లడి చేయవచ్చు.

(ఇ) విశ్వాసబద్ధమైన సంబంధం రీత్యా ఒక వ్యక్తికి అందుబాటులో ఉన్న సమాచారం, విశాల ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ తరహా సమాచారాన్ని వెల్లడి చేయాల్సిందేనని సమర్ధాధికారి భావించిన పక్షంలో దానిని కూడా వెల్లడిచేయవచ్చు.

(ఎఫ్) ఏదైనా విదేశీ ప్రభుత్వం నుంచి విశ్వాసబద్ధంగా అందిన సమాచారం.

(జి) ఏదైనా సమాచారం వెల్లడివల్ల ఏ వ్యక్తి ప్రాణానికయినా లేక భౌతిక భద్రతకయినా హాని కలుగుతుందంటే అలాంటి సమాచారం, చట్టాల అమలుకోసం, భద్రతాప్రయోజనాల కోసం గోప్యంగా సమాచారం అందించిన లేక సాయపడిన వారి గుర్తింపునకు దారితీసే సమాచారం.

(హెచ్) దర్యాప్తు ప్రక్రియనూ నేరస్థులను పట్టుకునేందుకూ ప్రాసిక్యూట్ చేసేందుకూ అవరోధాలు కల్పించే సమాచారం.

(ఐ) మంత్రిమండలి, కార్యదర్శులు, ఇతర అధికారుల సమాలోచనల సహా కేబినెట్ పత్రాలు, మంత్రిమండలి. తీసుకున్ననిర్ణయాలను అందుకు గల కారణాలను ఆ నిర్ణయాలకు ప్రాతిపదిక అయిన సమాచారాన్ని ఆ విషయం సంపూర్ణంగా ముగిసిన తర్వాతే వెల్లడి చేయాల్సి ఉంటుంది. ఈ సెక్షన్ లో నిర్దేశించిన మినహాయింపుల కిందకు వచ్చే సమాచారాన్ని మాత్రం వెల్లడి చేయరాదు.

(j) ప్రజా కార్యకలాపాలు, ప్రజా ప్రయోజనాలతో సంబంధం లేని వ్యక్తిగత సమాచారం. వ్యక్తుల వ్యక్తిగత జీవితంలోకి తొంగిచూసే అవాంఛనీయ అవకాశం కల్పించే సమాచారం. విశాల ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ తరహా సమాచారాల వెల్లడి ఉచితమేనని కేంద్ర పౌర సమాచార అధికారి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారి లేక అప్పిలేట్ అధికారి భావిస్తే ఈ సమాచారాలను కూడా వెల్లడి చేయవచ్చు. పార్లమెంటుకు లేక రాష్ట్ర శాసనసభకు అందించదగిన ఎలాంటి సమాచారాన్నయినా ఏ వ్యక్తికయినా అందించవచ్చు.

(2) అధికార రహస్యాల చట్టం, 1928తో లేక సబ్ సెక్షన్ (1) ప్రకారం ఇవ్వదగిన మినహాయింపులతో ఎలాంటి నిమిత్తం లేకుండా, రక్షిత ప్రయోజనాలకు కలిగే హాని కన్నా ప్రజా ప్రయోజనాలకు కలిగే మేలు ఎక్కువని అధికార యంత్రాంగం భావించిన పక్షంలో అలాంటి సమాచారాన్ని వెల్లడి చేయవచ్చు.

(3) సబ్ సెక్షన్ (1) లోని క్లాజులు (ఎ), (సి), (ఐ) లోని నిబంధనలకు సంబంధించి సెక్షన్ 6 కింద సమాచారం కోసం అభ్యర్ధన అందిన రోజుకు 20 సంవత్సరాల ముందు సంబంధించిన ఎలాంటి సంఘటన, విషయానికి సంబంధించిన సమాచారాన్ని అయినా కోరినవారికి అందించవచ్చు. ఆ 20. సంవత్సరాల గడువు ఏ రోజు నుంచి లెక్కించాలన్న ప్రశ్న తలెత్తనప్పుడు కేంద్ర ప్రభుత్వ నిర్ణయమే తుది నిర్ణయం అవుతుంది. ఈ చట్టంలో నిర్దేశించిన అప్పీళ్ల అవకాశం దీనికి కూడా వర్తిస్తుంది.

---

(9) సమాచారం అందించడం వలన రాజ్యానికి చెందినది. కాకుండా ఒక వ్యక్తికి చెందిన కాపీరైట్ ఉల్లంఘన జరిగే పక్షంలో అలాంటి సమాచారం కోసం వచ్చిన అభ్యర్ధనను ఏ రోజు నుంచి సెక్షన్-8లోని నిబంధనలకు భంగం కలగకుండానే తిరస్కరించవచ్చు.

10. (1) వెల్లడినుంచి మినహాయింపు ఉన్న సమాచారం అన్న కారణంతో ఒక అభ్యర్ధనను తిరస్కరించిన సందర్భంలో, ఈ చట్టంలోని నిబంధనలతో నిమిత్తం లేకుండా, మినహాయింపు పొందిన సమాచారం కాక ఆ రికార్డులో ఉన్న ఇతర సమాచారాన్ని విడదీసి చూపగలిగిన పక్షంలో అలాంటి సమాచారాన్ని అందించవచ్చు.

(2) సబ్ సెక్షన్ (1) కింద రికార్డులోని కొద్ది భాగాన్ని మాత్రమే వెల్లడి చేయాలని నిర్ణయించినప్పుడు కేంద్ర పౌర సమాచార అధికారి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారి దరఖాస్తుదారుకు ఈ కింది విషయాలు తెలియజెపుతూ నోటీసు ఇవ్వాలి.

(ఎ) కోరిన రికార్డుల్లో వెల్లడి నుంచి మినహాయింపు పొందిన భాగాన్ని విడదీసి మిగతా భాగాన్ని మాత్రమే వెల్లడి చేస్తున్న విషయం

(బి) ఆ నిర్ణయానికి గల కారణాలు, నిర్ణయానికి ముందు పరిశీలనలో వెల్లడి అయిన అంశాలు, వాటికి సంబంధించిన విషయాలు.

(సి) నిర్ణయం తీసుకున్న వ్యక్తి పేరు హోదా.

(డి) ఆ వ్యక్తి నిర్ణయించిన రుసుము వివరాలు, దరఖాస్తుదారు చెల్లించాల్సిన రుసుము వివరాలు.

(ఇ) నిర్ణయం పునఃపరిశీలించ కోరేందుకు దరఖాస్తుదారుకున్న హక్కులు వసూలు చేసే రుసుము వివరాలు, పునఃపరిశీలన కోరేందుకు గల మార్గాలు సెక్షన్ 19 లోని సబ్ సెక్షన్ (1) కింద. నియమితులైన సీనియర్ అధికారి లేక కేంద్ర సమాచార కమీషన్ లేక రాష్ట్ర సమాచార కమీషన్ వివరాలు పునఃపరిశీలన కోరేందుకు ఉన్న కాలపరిమితి. పద్ధతి ఇతర వివరాలు.

11. (1) తృతీయ పక్షానికి చెందిన సమాచారం లేక తృతీయ పక్షం అందించిన సమాచారం, దానిని గోప్యమనదిగా ఆ తృతీయ పక్షం భావిస్తున్నప్పుడు, అలాంటి సమాచారాన్ని చట్టం కింద వెల్లడి చేయాలని కేంద్ర పౌర సమాచార అధికారి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారి భావించినప్పుడు, ఆ సమాచారం కోసం అభ్యర్ధన అందిన అయిదు రోజుల లోగా కేంద్ర పౌర సమాచార అధికారి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారి సదరుతృతీయ పక్షానికి ఆ అభ్యర్ధన గురించి రాతపూర్వకమైన నోటీసు ఇవ్వాలి. దరఖాస్తుదారు కోరిన రికార్డు లేక సమాచారం లేక అందులో కొంత భాగం వెల్లడిం చేయాలని భావిస్తున్నట్లు తెలుపుతూ, అలా వెల్లడి చేయవచ్చో లేదో మౌఖికంగా గానీ, లిఖితపూర్వకంగా గానీ దఖలు చేయాల్సిందిగా తృతీయ పక్షాన్ని ఆ నోటీసులో కోరాలి. సమాచారాన్ని వెల్లడి చేయాలన్న నిర్ణయం తీసుకునే ముందు తృతీయ పక్షం దఖలును పరిగణనలోకితీసుకోవాలి. చట్టం పరిరక్షిస్తున్న వాణిజ్య, వ్యాపార రహస్యాలను మినహాయించి ఏదైనా సమాచారం వెల్లడి తృతీయ పక్షానికి కలిగించే హానికన్నా ప్రజా ప్రయోజనాలకు చేకూర్చే మేలు ఎక్కువని భావించినపుడు ఆ సమాచారాన్ని వెల్లడి చేయవచ్చు.

(2) సబ్ సెక్షన్ (1) కింద ఒక తృతీయ పక్షానికి నోటీసు ఇచ్చినపుడు, ఆ నోటీసు అందిన నాటి నుంచి పదిరోజులలోగా సమాచార వెల్లడిప్రతిపాదనపై తమ వాదన దాఖలు చేసుకునేందుకు ఆ తృతీయ పక్షానికి అవకాశం ఇవ్వాలి. (3) సెక్షన్ 6 కింద సమాచారం కోరిన అభ్యర్ధన అందినప్పుడు, సబ్ సెక్షన్ (2) కింద తమ వాదన వినిపించేందుకు తృతీయ పక్షానికి అవకాశం ఇచ్చినతర్వాత, అభ్యర్ధన అందిన నాటి నుంచి 40 రోజుల్లోపు సెక్షన్ (7) లోని నిబంధనలతో నిమిత్తం లేకుండా కేంద్ర పౌర సమాచార అధికారి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారి ఆ సమాచారాన్ని లేక రికార్డులను లేక అందులోభాగాన్ని వెల్లడి చేయాలా వద్దో నిర్ణయించి, తమ నిర్ణయాన్ని నోటీసు ద్వారా తృతీయ పక్షానికి తెలియజేయాలి

(4) సబ్ సెక్షన్ (3) కింద ఇచ్చిన నోటీసులో. ఆ నోటీసు అందుకున్న తృతీయ పక్షానికి అందులోని నిర్ణయంపై సెక్షన్ 19 కింద అప్పీలుకు వెళ్లేందుకు హక్కు ఉందని కూడా తెలియపరచాలి.

# ఛాప్టర్ III

## కేంద్ర సమాచార కమిషన్

(12) (1) ఈ చట్టం కింద సంక్రమించిన అధికారులను వినియోగించేందుకు, అప్పగించిన బాధ్యతలను నిర్వహించేందుకు అధికార గెజిట్లోనోటిఫికేషన్ ద్వారా కేంద్ర సమాచార కమిషన్ అనే సంస్థను ప్రభుత్వం స్థాపిస్తుంది.

(2) కమిషన్ లో కిందివారు ఉంటారు.

(ఎ) ప్రధాన సమాచార కమిషనర్

(బి) పదిమందికి మించకుండా అవసరమైన సంఖ్యలో కేంద్ర సమాచార కమిషనర్లు

(3) ప్రధాన సమాచార కమిషనర్ ను, కేంద్ర సమాచార కమిషనర్లను ఒక కమిటీ సిఫారసు మేరకు రాష్ట్రపతి నియమిస్తారు. ఆకమిటీలో కిందివారు ఉంటారు.

(ఏ) ప్రధానమంత్రి కమిటీకి ఛైర్ పర్సన్ గా వ్యవహరిస్తారు.

(బి) లోక్ సభలో ప్రతిపక్షనేత

(సి) ప్రధానమంత్రి నామినేట్ చేసే ఒక కేంద్ర క్యాబినేట్ మంత్రి,

(వివరణ : లోక్ సభలో గుర్తింపుపొందిన ప్రతిపక్ష నాయకుడు లేకపోతే ప్రతిపక్ష పార్టీలో అతిపెద్ద పార్టీ నాయకుణ్ని ప్రతిపక్ష నేతగాపరిగణిస్తారు.)




(4) కేంద్ర సమాచార కమిషన్ కార్యకలాపాల సాధారణ పర్యవేక్షణ. దిశానిర్దేశం నిర్వహణ అధికారాలు ప్రధాన సమాచార కమిషనర్ కుసంక్రమిస్తాయి. ఈ అధికారాల వినియోగంలో ప్రధాన సమాచార కమిషనర్ కు కేంద్ర సమాచార కమిషనర్లు సాయపడతారు. ఈ చట్టంకింద స్వతంత్ర ప్రతిపత్తిలో మరే అధికారానికి లోబడకుండా కేంద్ర సమాచార కమిషన్ వినియోగించే అన్ని అధికారాలనూ, నిర్వహించే అన్ని పనులనూ కేంద్ర సమాచార కమిషనర్ వినియోగించవచ్చు. నిర్వహించవచ్చు.

(5) ప్రధాన కమిషనర్ సమాచార కమిషనర్లు ప్రజా జీవనంలో సుప్రసిద్ధులై ఉండాలి. వారికి విషయ పరిజ్ఞానం, చట్టం, శాస్త్ర సాంకేతికరంగాలు, సామాజిక సేవ, మేనేజ్ మెంట్, జర్నలిజం. ప్రసార మాధ్యమాలు, కార్యనిర్వహణ పరిపాలనలో అనుభవం ఉండాలి.

(6) ప్రధాన సమాచార కమిషనర్ లేక సమాచార కమిషనర్ పార్లమెంట్ సభ్యులు గానీ రాష్ట్రాలు లేక కేంద్రపాలిత ప్రాంతాల శాసనసభ్యులుగానీ అయి ఉండరాదు. ఆర్థికంగా లాభం చేకూరే ఏ ఇతర పదవిలోనూ ఉండరాదు. ఏ రాజకీయ పార్టీతోనూ సంబంధం ఉండకూడదు. ఏ ఇతర వ్యాపారాన్ని గానీ వృత్తిని: గాని నిర్వహించరాదు.

(7) కేంద్ర సమాచార కమిషన్ కేంద్ర కార్యాలయం ఢిల్లీలో ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం నుంచి ముందుగా ఆమోదం పొందిన తర్వాత కేంద్రసమాచార కమిషన్ దేశంలోని ఇతర ప్రాంతాల్లో కార్యాలయాలు నెలకొల్పవచ్చు.

---

13. (1) ప్రధాన సమాచార కమిషనర్ ప్రమాణస్వీకారం చేసిన నాటి నుంచి అయిదేళ్లపాటు పదవిలో ఉంటారు. ప్రధాన సమాచారకమిషనర్ పునర్నియామకానికి అవకాశం లేదు. 65 ఏళ్ల వయస్సు వచ్చిన తర్వాత ఏ సమాచార కమిషనర్ కూడా పదవిలో ఉండేందుకు వీలులేదు.

(2) ప్రతి సమాచార కమిషనర్ పదవి చేపట్టిన నాటి నుంచి అయిదేళ్లపాటు లేక 65 ఏళ్ల వయస్సు వచ్చేవరకూ ఏది ముందయితే అంతవరకూ పదవిలో ఉంటారు. పదవీ విరమణ తర్వాత పునర్నియామకానికి అవకాశం లేదు. ఈ సబ్ సెక్షన్ కింద పదవీ విరమణచేసే ఏ సమాచార కమిషనర్ కు అయినా సెక్షన్ 12, సబ్ సెక్షన్ (3) లో నిర్దేశించిన విధంగా ప్రధాన సమాచార కమిషనర్ గా నియమితులయ్యే అర్హత ఉంటుంది. అలా ప్రధాన సమాచార కమిషనర్ గా నియమితులైన వ్యక్తి ఈ రెండు పదవుల్లోనూ కలిపి అయిదేళ్లకు మించి పదవిలో ఉండరాదు.

(3) ప్రధాన సమాచార కమిషనర్ లేక సమాచార కమిషనర్ పదవిలో ప్రవేశించే ముందు రాష్ట్రపతి ఎదుటగానీ, ఈ పనికోసం రాష్ట్రపతి నియమించిన మరో వ్యక్తి ముందుగానీ మొదటి షెడ్యూల్లో పొందుపరిచిన పద్ధతిలో పదవీ ప్రమాణస్వీకారం చేయాలి.


(4) ప్రధాన సమాచార కమిషనర్ లేక సమాచార కమిషనర్ఎప్పుడైనా స్వదస్తూరితో రాష్ట్రపతికి లేఖ రాసి పదవికి రాజీనామా సమర్పించవచ్చు. సెక్షన్ 14లో నిర్దేశించిన రీతిలో ప్రధాన సమాచార కమిషనర్ ను లేక సమాచార కమిషనర్ నూ పదవి నుండి తొలగించవచ్చు.

(5) వేతనాలు, అలవెన్సులు, ఇతర సర్వీసు నియమ నిబంధనలు:

(ఎ) ప్రధాన సమాచార కమిషనర్ కు ప్రధాన ఎన్నికల కమిషనర్ తో సమానంగా ఉంటాయి.

(బి) సమాచార కమిషనర్ కు ఎన్నికల కమిషనర్ తో సమానంగా ఉంటాయి. ప్రధాన సమాచార కమిషనర్, సమాచార కమిషనర్ నియమితులైన సమయంలో, గతంలో కేంద్ర ప్రభుత్వం కింద లేక రాష్ట ప్రభుత్వం కింద చేసిన సర్వీసుకు పెన్షన్ తీసుకుంటున్నట్లయితే (వికలాంగులు, గాయపడిన వారికి ఇచ్చే పెన్షన్ కాకుండా) ఒకేసారి చెల్లింపు కోసం మార్పించుకున్న పెన్షన్. గ్రాట్యుటీ మినహా ఇతర పదవీవిరమణ లాభాలతో సమానమైన పెన్షన్ సహా ఆ మొత్తాన్ని వేతనం నుంచి మినహాయిస్తారు. ప్రధాన సమాచార కమిషనర్, సమాచారకమిషనర్లు తమ నియామక సమయంలో, గతంలో కేంద్ర చట్టాల కింద లేక రాష్ట్ర చట్టాల కింద ఏర్పాటైన కార్పొరేషన్లలో చేసిన సర్వీసుకూ లేక కేంద్ర ప్రభుత్వ లేదా రాష్ట్ర ప్రభుత్వం యాజమాన్యంలోని లేక నియంత్రణలోని ప్రభుత్వ కంపెనీలలో చేసిన సర్వీసుకు పదవీ విరమణ లబ్ది పొందుతున్నట్లయితే ఆ లబ్దికిసమానమైన పెన్షన్ మొత్తాన్ని మినహాయించి వేతనం చెల్లిస్తారు. ప్రధాన సమాచార కమిషనర్, సమాచార కమిషనర్ల నియామకంతర్వాత వారి వేతనాలు, అలవెన్సులు, సర్వీసు నియను నిబంధనలను వారికి నష్టం కలిగించే రీతిలో మార్చడం జరగదు.

(6) ఈ చట్టం కింద నిర్వహించాల్సిన కార్యాలను సమర్థవంతంగా నిర్వహించడం కోసం అవసరమైన అధికారులనూ ఉద్యోగులనూ కేంద్రప్రభుత్వం ప్రధాన సమాచార కమీషనర్ కూ, సమాచార కమిషనర్లకూ అందిస్తుంది. ఆ అధికారులుకూ, ఉద్యోగులకూ చెల్లించాల్సిన వేతనాలు ఎలవెన్సుల విషయంలో, సర్వీసు నియమనిబంధనల విషయంలో నిర్ణీత పద్ధతిలో వ్యవహరిస్తారు



14. (1) నిరూపిత అనుచిత ప్రవర్తన ఆశక్తత కారణాలతో సబ్ సెక్షన్ (3)లోని నిబంధనలకు లోబడి ప్రధాన సమాచార కమిషనరు,లేక ఏ సమాచార కమిషనర్ ను అయినా రాష్ట్రపతి ఉత్తర్వు ద్వారా మాత్రమే పదవి నుంచి తొలగించవచ్చు. రాష్ట్రపతి సూచనమేరకుసుప్రీంకోర్టు విచారణ జరిపి అనుచిత ప్రవర్తన లేక ఆశక్తత కారణంతో ప్రధాన సమాచార కమిషనర్ లేక సమాచార కమిషనర్ను పదవి నుంచితొలగించవచ్చని చెప్పిన తర్వాత రాష్ట్రపతి ఆ ఉత్తర్వును జారీ చేయాలి.

(2) సబ్ సెక్షన్ (1) కింద ప్రధాన కమిషనర్ లేక సమాచార కమిషనర్ పై విచారణకు సుప్రీంకోర్టుకు సూచించిన తర్వాత, ఆ విచారణజరుగుతున్న సమయంలో సదరు ప్రధాన సమాచార కమిషనర్ లేక సమాచార కమిషినర్ ను సుప్రీంకోర్టు నివేదిక అంది ఉత్తర్వు జారీ చేసేంతవరకు రాష్ట్రపతి సస్పెండ్ చేయవచ్చు. అవసరం అనుకున్న పక్షంలో కార్యాలయంలోకి ప్రవేశించకుండా నిషేదించవచ్చు.

(3) సబ్ సెక్షన్ (1) లోని నిబంధనలతో నిమిత్తం లేకుండా ప్రధాన సమాచార కమిషనర్ ను లేక సమాచార కమిషనర్ ను రాష్ట్రపతి తన ఉత్తర్వుల ద్వారా ఈ కిందికారణాలతో పదవి నుంచి తొలగించవచ్చు.

(ఎ) దివాళా తీసినట్లు నిర్ణయమైనపుడు

(బి) ఏదైనా నేర నిరూపణ జరిగి, ఆ నేరం నీతి బాహ్యామైనదని రాష్ట్రపతి భావించినప్పుడు,

(సి) ఆర్థికలాభం కోసం పదవిలో ఉన్నప్పుడు తన విధి నిర్వహణలో సంబంధం లేని ఇతర పనులు చేసినప్పుడు.

(డి) శారీరకంగా లేకమానసికంగా దుర్బలులై పదవిలో కొనసాగేందుకు పనికిరాకుండా పోయారని రాష్ట్రపతి భావించినప్పుడు

(ఇ) ప్రధాన సమాచార కమిషనర్ లేక సమాచార కమిషినర్ తమ విధి నిర్వహణకు నష్టం చేకూర్చే అవకాశం ఉన్న ఆర్థిక ప్రయోజనాలనూ, ఇతరతా ప్రయోజనాలను పొందినప్పుడు

(4) కేంద్ర ప్రభుత్వం లేకదాని తరుపున చేసుకున్న ఏ ఒప్పందం, కాంట్రాక్టులోనయినా ప్రధాన సమాచార కమిషనర్ లేకసమాచార కమిషనర్ అయినా ఏ తరహాలోనయినా ఆసక్తి చూపించినా. కల్పించుకున్నాసబ్ సెక్షన్ (1)లో పేర్కొన్న అనుచిత ప్రవర్తన కు పాల్పడినట్లు లెక్క. ఏదయినా ఇన్ కార్పొరేటెడ్ కంపెనీ లాభాలు ఆదాయాలు, రాబడుల్లో సభ్యుడిగా కాక మరో విధంగా పాలు పంచుకున్న సందర్భం కూడా అనుచిత ప్రవర్తన కిందకు వస్తుంది.









# శ్రమ చేద్దాం.. శ్రమను గుర్తిద్దాం.. శ్రమను గౌరవిద్దాం

## మే డే రోజున ప్రతిభ పూనుదాం..!



మే 1 తేదీన అంటే మే డే. దీన్ని అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (International Labour day 2025) అని కూడా పిలుస్తారు.మనం ప్రతియేటా మే 1వ తేదీన మేడే లేదా అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం (Labour Day 2024) జరుపుకుంటామన్న విషయం తెలిసిందే. మే డే జరుపుకునేందుకు ప్రధానంగా రెండు కారణాలు ఉన్నాయి. ఆ రోజున కార్మికులు వారి హక్కులను గుర్తు చేసుకోవడం, సమాజానికి వారు చేసిన సేవలకు గాను తగిన గుర్తింపు ఇచ్చి వారిని సన్మానించడం. కార్మిక దినోత్సవం మూలాలు పరిశీలిస్తే మనకు 19వ శతాబ్దంలో కనిపిస్తాయి. అప్పుడు అమెరికాలో కార్మికులు తమ హక్కుల కోసం పోరాడారు. 1886, మే 1న దాదాపు 2 లక్షల మంది కార్మికులు 8 గంటల పనిదినాన్ని డిమాండ్ చేస్తూ భారీ సమ్మెకు దిగారు. అంతేకాకుండా చక్కటి పనివాతావరణాన్ని కల్పించడం, తక్కువ వేతనాలు, బాలకార్మికుల వంటి అంశాలపై కూడా పోరాటం చేశారు.అమెరికాలో ప్రారంభమైన ఈ ఉద్యమం అటు ఐరోపా దేశాలకు కూడా పాకింది. షికాగోలో హింసాత్మకంగా మారింది. షికాగోలోని హేమార్కెట్ స్క్వేర్‌లో జరిగిన శాంతియుత సమావేశంలో బాంబు పేలడంతో ఈ ఘటన విషాదకరంగా మారింది. ఈ ఘటనలో ఇటు పోలీసులు అటు సమ్మెలో ఉన్న కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఇక చేసేదిలేక ప్రభుత్వం దిగొచ్చి 1894లో కార్మిక దినోత్సవం ఏర్పాటు చేస్తూ ఆరోజు సెలవుదినంగా ప్రకటించింది. 1916లో తొలిసారిగా రోజుకు 8 పని గంటలు మాత్రమే అన్న డిమాండ్‌కు ప్రభుత్వం అంగీకారం తెలిపింది.ఇక.. భారత్‌లో మొదటిసారిగా 1923 మే 1వ తేదీన కార్మిక దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. మనదేశంలో ఇతర దేశాల కంటే ముందే కలకత్తాలో కార్మికుల పనిగంటల కోసం హౌరా రైల్వే స్టేషన్లో 1862లోనే సమ్మె చేశారు. 1923లో తొలిసారిగా భారత్ దేశంలో మే డే ను పాటించారు. ఆ తర్వాత 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడడంతో అప్పటి నుంచి కార్మికవర్గాల్లో చైతన్యం మొదలైంది.దీంతో మే డే

పాటిస్తున్నారు.కానీ అసంఘటిత కార్మిక వర్గం అన్ని రంగాల్లో వచ్చింది. 1985 తర్వాత చోటుచేసుకున్న ప్రైవేటైజేషన్, లిబరలైజేషన్, గ్లోబలైజేషన్ (ఎల్పీజి) పరిణామాల వల్ల అసంఘటిత కార్మికవర్గాల కార్మిక చట్టాలు అమలుకు నోచుకోవడంలేదు. రెండో ప్రపంచ యుద్ధం తరవాత ఐరోపా దేశాల్లో మే 1వ తేదీని సెలవు దినంగా పాటించడం మొదలుపెట్టారు. అనంతరం అనేక దేశాలు ఇదే బాటలో నడిచాయి. చాలా దేశాల్లో కార్మికులకు సంబంధించిన అనేక సంక్షేమ పథకాలు ఆ రోజునే అమల్లోకి వచ్చాయి. ఈ రోజును హిందీలో "కామ్‌గర్ దిన్" అని, కన్నడలో "కార్మికర దినచరనే" అని, మరాఠీలో "కమ్‌గర్ దివస్" అని మరియు బెంగాలీలో "శ్రోమిక్ దిబోష్" అని పిలుస్తారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 80కి పైగా దేశాల్లో కార్మిక దినోత్సవాన్ని జరుపుకుంటారు. సామాజిక న్యాయం, అందరికీ గౌరవప్రదమైన పనిని ప్రోత్సహించడానికి 1919లో ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ (ILO)ను స్థాపించారు. అంతర్జాతీయ కార్మిక ప్రమాణాలను నెలకొల్పడంలో, ప్రపంచవ్యాప్తంగా కార్మికుల హక్కులను ప్రోత్సహించడంలో ఈ ఐఎల్ఓ (ILO) కీలక పాత్ర పోషిస్తుంది.





# భక్తుల కోలాహలం నడుమ హనుమాన్ శోభయాత్ర




అనకాపల్లి పవర్ ఆఫ్ ఆర్.టి.ఐ జైశ్రీరామ్ నినాదాలతో అనకాపల్లి కాషాయమైంది అనకాపల్లి నగరం మొత్తం కాషాయం రంగు జెండాలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో పరిషత్ అధ్యక్షులు డాక్టర్ డి డి నాయుడు అధ్యక్షతన జరిగిన హనుమాన్ శోభాయాత్ర సుంకరమెట్ట కూడలి సత్యనారాయణ స్వామి దేవాలయం నుండి అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ ప్రారంభించారు. ఈ శోభాయాత్ర సుంకరమెట్ట సత్యనారాయణ స్వామి దేవాలయం నుండి సాయంత్రం నాలుగున్నర గంటలకు ప్రారంభమైంది. శోభాయాత్ర లో హనుమాన్ భక్తులు జైశ్రీరామ్, జై హనుమాన్,భారత్ మాతాకీ జై, వందేమాతరం అంటూ నినాదాలు చేశారు భజనలు కోలాటాలు నేలవేషాలు తో రింగ్ రోడ్డు చిన్ననాలుగురోడ్లు జంక్షన్ కన్యకాపరమేశ్వరి కూడలి వేల్పులవీధి,ఎన్టీఆర్ జంక్షన్ శారదా నది వంతెన మీదగా ఏఎంఏఎల్ కళాశాల కూడలిలోని ఉన్నటువంటి ఆంజనేయస్వామి దేవాలయం వరకు కొనసాగింది.

హిందువుల్లో చైతన్యం రావాలి అనఘానంద స్వామి

అనఘానంద స్వామి మాట్లాడుతూ మన ఇంటిలో పూజ గదిని ఎంతయితే పవిత్రంగా చూసుకుంటామో అంతే పవిత్రంగా మన భారతదేశాన్ని పరిరక్షించుకోవాలి. భారతదేశం అనేది ఒక కర్మభూమి, దైవభూమి, జ్ఞానభూమి అంటున్నాము. సనాతన ధర్మానికి పుట్టినిల్లు మన భారతదేశం పుట్టినింట్లోనే మనకు రక్షణ లేకపోతే ఎలా? అలాంటి భారతదేశంలో సనాతన ధర్మం పాటించే హిందువుల పైన దాడులు జరుగుతున్నాయి, మీరు హిందువులా అని అడిగి మరీ చంపడం అనేది ఎంత దారుణం! మనం ఎక్కడున్నాం! ఏం చేస్తున్నాం? హిందువుల్లో ఐక్యత కొరవడింది. అందుకే ఈ దాడులు జరుగుతున్నాయి ఇప్పటికైనా హిందువులందరూ చైతన్యంగా ముందుకు వెళ్లాలి హిందువులందరూ ఐక్యంగా ఉండాలి. ఏ సమస్య భారతదేశానికి వచ్చిన హిందువులు అందరూ బంధువులు అనుకుంటూ ముందుకు సాగాలి అని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువతలో సామాజిక స్పృహ లోపించిందన్నారు.



యువత హనుమంతుడిని ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. భక్తి అంటే ఇంటిలో ఉండే భగవద్గీత రామాయణం భాగవతం లాంటి పుస్తకాలకు దండం పెట్టడం, పటాలను పూజించడం, ప్రసాదాలు తినడం కాదన్నారు. భారతీయ సాంస్కృతిక సాంప్రదాయాలపై ప్రచారం చేయాలని సూచించారు.



కాశీ వేద పండితులతో శారదా నదికి హారతి

వారణాసి నుండి వచ్చిన వేద పండితులతో పుణ్య నది అయిన శారదా నదికి హారతి ఇచ్చారు

ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా నలుమూలల నుండి వేలాదిమంది హనుమాన్ భక్తులు పాల్గొన్నారు




అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ పట్టణ అధ్యక్షులు విల్లూరి శ్రీనివాసరావు మరియు ప్రముఖులు,విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షులు నుదుటిపాటి తాతాజీ మరియు పరిషత్ సభ్యులు జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, బీజేవైఎం అధ్యక్షులు జి స్వరూప్ హిందూ దేవాలయ పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొణతాల అప్పలరాజు , వినాయక నిమజ్జనోత్సవం కమిటీ చైర్మన్ ఆడారి కుమారస్వామి ప్రముఖ వైద్యులు డాక్టర్ విక్రమ్ మరియు అనేక హిందూ ధార్మిక సంస్థలు సభ్యులు దేవాలయల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు బర్త్ డే.. కామన్ డీపిని విడుదల చేసిన లోకేశ్

మీ నవ్వు చెరగకూడదు...
మీ లక్ష్యం చెదరకూడదు..
కోట్ల మంది ఆశలు మీపైనే..
భావితరాల బ్రతుకు మీతోనే..
కాలం కరుణించకపోయినా..
వ్యతిరేక పవనాలెన్ని వీచినా..
వడివడిగా సాగిపో నీ గమ్యం వైపు..
తెలుగు నేలవైపు తిప్పు ప్రపంచపు చూపు...
వర్ధిల్లు వర్ధిల్లు వెయ్యేళ్ళు అమరేంద్రుడువై...
కొలువై నిలిచిపో హృదయాల్లో స్వర్ణాంధ్ర వల్లభుడివై...!!

పనే శ్వాసగా, రాష్ట్ర అభివృద్దే ప్రాణంగా, నవ్యాంధ్ర నిర్మాణమే ఊపిరిగా..
అలుపెరగని పోరాటం చేస్తున్న నవ యువకుడు...
స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాత....
తెలుగు జాతి గర్వించదగ్గ జన నేత....
అపర చాణిక్యుడు...
అమరావతి రాజ్య సృష్టికర్త... నిరంతర శ్రామికుడు...
అపర భగీరధుడు...
పేదల పెన్నిధి...
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయిడు గారికి పుట్టిన రోజు శుభాకాంక్షలు



# ఏసీబీ దాడులు

**చిత్తూరు జిల్లా సదుం తహసిల్దార్ కార్యాలయంపై ఏసీబీ అధికారుల దాడులు.**



.షఫీ ఉల్లా అనే రైతు దగ్గర నుంచి 75 వేలు లంచం అడిగిన తహసిల్దార్ హుస్సేన్, అమ్మగారిపల్లి విఆర్వో మహబూబ్ బాషా.

**ప్రకాశం జిల్లా మద్దిపాడు మండల తహసిల్దార్ కార్యాలయంపై ఏసీబీ అధికారుల దాడులు.**



మద్దిపాడు మండలం.దొడ్డవరం వీఆర్వో ద్వారా 90,000 లంచం తీసుకుంటున్న మద్దిపాడు మండల తహసిల్దార్ సృజన్ కుమార్ ను బుధవారం ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు

**విజయనగరం జిల్లా డెంకాడ మండల తహసీల్దార్ కార్యాలయంపై ఏసీబీ అధికారుల దాడులు.**



లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన వీఆర్ఓ డెంకాడ మండల తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. బొడ్డవలస పంచాయితీ వీఆర్ఓ శ్రీనివాసరావు లంచం తీసుకుంటుండగా ఎసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. బొడ్డవలస గ్రామానికి చెందిన ఓ రైతు వద్ద నుంచి డబ్బులు డిమాండ్ చేయడంతో రైతు ఏసీబీ అధికారులును ఆశ్రయించారు. రైతు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆకస్మికంగా కార్యాలయంలో తనిఖీలు చేయగా వీఆర్వో నగదు తీసుకుంటుంగా అధికారులకు చిక్కాడు.

14400

అవినీతి అధికారులకు

**తప్పదు జైలు శిక్ష**

**జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఏసీబీ అధికారుల దాడులు..**



ట్రెజరీ ఆఫీసు లో పని చేస్తున్న సీనియర్ అసిస్టెంట్ రఘు రూ. 7 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ ఆఫీసర్లు. ఓ వ్యక్తికి సాంక్షన్ చేసిన డబ్బులకు ప్రతిఫలంగా లంచం ఇవ్వాలని డిమాండ్ చేసిన సీనియర్ అసిస్టెంట్ రఘు. నిత్యం వేధింపులకు గురి చేయడంతో ఏసీబీని ఆశ్రయించిన బాధితుడు.




**ఏసీబీ వలలో పిఠాపురం రూరల్ ఎస్సై.**



పిఠాపురం రూ. 20,000 లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన పిఠాపురం రూరల్ ఎస్సై గుణశేఖర్. పిఠాపురం రూరల్ ఎస్సై గుణశేఖర్ లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కటం చర్చనీయాంశంగా మారింది. పిఠాపురం మండలం దొంతమూరు గ్రామానికి చెందిన కిల్లాడి దుర్గాప్రసాద్ సానబోయిన గంగరాజు అనువారి నుండి ఎస్సీ ఎస్టీ కేసు నుండి తప్పించుటకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వారి పేర్లను తొలగించుటకు రూ. 20,000

లంచం తీసుకుంటూ ఎస్సై అతని వ్యక్తిగత డ్రైవర్ శివ ఏసీబీ వలలో చిక్కారు. జిల్లా అవినీతి నిరోధక శాఖ ఏసీబీ డి.ఎస్.పి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ఏసీబీకి వచ్చిన పక్క సమాచారంతో దాడి చేయగా పిఠాపురం రూరల్ ఎస్సై గుణశేఖర్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హండ్రెడ్ గా పట్టుబడ్డాడు. జరిగిన సంఘటనపై కాకినాడ జిల్లా అడిషనల్ ఎస్పీ మనీష్ దేవరాజ్ పాటీల్ శాఖ పరమైన దర్యాప్తు జరిపి తగు చర్యలు చేపట్టనున్నట్లు ప్రకటించారు...

# ప్రభుత్వం వెంటనే ప్రజా రవాణా డిపార్ట్మెంట్ (పీటీడీ ఆర్టీసీ) డిమాండ్లను పరిష్కరించాలి -NMU డిమాండ్




APPTD లో దీర్ఘకాలికంగా నెలకొని ఉన్న సమస్యల పై యాజమాన్యం ఉద్యోగుల పట్ల వ్యవరిస్తున్న వ్యతిరేక ధోరణికి నిరసనగా రాష్ట్రంలోని 129 డిపోలలో మరియు నానాపరేషన్ యూనిట్లలో డిమాండ్స్ తోకుడిన ప్లే కార్డుల ప్రదర్శన తో నిరసన తెలియజేశారు. అయినప్పటికీ గత నాలుగు నెలలుగా సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్న మేనేజ్మెంట్ వైఖరికి నిరసనగా అంచలంచలుగా NMU A నిర్వహిస్తున్న నాలుగో విడత ఉద్యమ కార్యచరణలో భాగంగా ఉద్యమం తీవ్ర రూపం దాల్చే విధంగా ఈ కింద డిమాండ్స్ ఖచ్చితంగా ప్రభుత్వం తీర్చాల్సిందిగా డిమాండ్ చేశారు

👉 ఉద్యోగుల ఉద్యోగ.భద్రతా సర్క్యులర్ 1/2019 ను వెంటనే ... అమలు చేయాలి

👉 . అక్రమ సస్పెన్షన్లు అక్రమ రిమూవల్స్ ను వెంటనే...ఆపాలి

👉 గత నాలుగు సంవత్సరాలుగా ఆగిపోయిన ప్రమోషన్స్ వెంటనే....ఇవ్వాలి

👉 గ్యారేజీ ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను వెంటనే... పరిష్కరించాలి

👉 మహిళా ఉద్యోగులకు ప్రభుత్వ జీవో ప్రకారం పిల్లల సంరక్షణ సెలవులు వెంటనే మంజూరు.. చేయాలి

👉 . నాన్ ఆపరేషన్ ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే... పరిష్కరించాలి

👉 ఉద్యోగులకు అనారోగ్య సెలవులకు పూర్తి జీతం.... చెల్లించాలి

👉 E.H.S స్థానంలో పాత వైద్య విధానాన్ని... పునరుద్ధరించాలి

👉. ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వం ద్వారా లేదా సంస్థ ద్వారామాత్రమే... కొనాలి

👉 114 జీవో లో పొందిన పరిచిన మేరకు నైట్ అవుట్ అలవెన్స్లను 150 నుంచి 400 వరకు.... చెల్లింపులు చేయాలి

👉 ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సంస్థపరంగా వేతనాలు.... చెల్లించాలి

👉డిప్టేషన్లను యధావిధిగా... కొనసాగించాలి

# అనుమతి లేని 35 పెయిన్ కిల్లర్స్ మందులపై నిషేధం విధించిన కేంద్రం..

పెయిన్ కిల్లర్స్ సహా 35 అనుమతి లేని మందులపై నిషేధం విధించిన కేంద్రం.. లిస్ట్‌లో ఉన్న ట్యాబ్లెట్స్ ఇవే, దేశంలో అనుమతి లేని మిక్స్‌డ్ మందులపై కఠినంగా వ్యవహరించేందుకు కేంద్ర ఆరోగ్య నియంత్రణ సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. భారతదేశంలో ఔషధాల నియంత్రణ బాధ్యత వహిస్తున్న సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (CDSCO) అత్యవసరంగా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కీలక ఆదేశాన్ని జారీ చేసింది.అందులో 35 ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ (FDCs) మందుల ఉత్పత్తి, అమ్మకాలు, పంపిణీ నిలిపేయాలని సూచించింది. ఈ జాబితాలో పెయిన్ కిల్లర్స్, షుగర్ మందులు, రక్తపోటు నియంత్రణకు ఉపయోగించే మందులు, నరాల నొప్పికి ఉపయోగించే ఔషధాలు, సంతాన సాఫల్య మందులు, పోషకాలకు సంబంధించిన మందులు ఉన్నాయి. వీటిలో ఒకే ట్యాబ్లెట్‌లో రెండు లేదా అంతకన్నా ఎక్కువ మందులను కలిపి తయారు చేసినట్లు అధికారులు గుర్తించారు. వీటికి సరైన శాస్త్రీయ ఆధారాలు లేకపోవడం వల్ల ప్రజల ఆరోగ్యానికి ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంది. అటు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు తమ ఔషధ అనుమతి ప్రక్రియను మళ్లీ సమీక్షించాలని, ఇకపై మిశ్రమ మందులకు అనుమతులు ఇవ్వడంలో మరింత జాగ్రత్త వహించాలని CDSCO ఆదేశించింది. నొప్పి నివారణ మందులు, పోషకాహార సప్లిమెంట్లు మరియు డయాబెటిస్ వ్యతిరేక మందులు సహా అనుమతి లేని 35 స్థిర-మోతాదు కలయిక ఔషధాల తయారీ, అమ్మకం మరియు పంపిణీని నిలిపివేయాలని అన్ని రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల ఔషధ నియంత్రణ సంస్థలను ఆదేశించింది.





**ఇంతకీ FDC అంటే ఏంటి?**

ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ (FDC) అనేది ఒక్కే మాత్రలో రెండు లేదా అంతకన్నా ఎక్కువ మందులను కలిపి తయారుచేసే ఔషధం. వీటిని కొంతమంది "కాక్‌టెయిల్ పిల్స్" అనే పేరుతో కూడా పిలుస్తారు. తక్కువ ఖర్చుతో త్వరగా ప్రభావం చూపుతాయనే కారణంతో వీటిని ఉపయోగిస్తుంటారు. కానీ శాస్త్రీయంగా వాటి ఫలితాలు మెరుగ్గా ఉంటాయని చెప్పలేమని అధికారులు చెబుతున్నారు.

ఈ విషయమై భారత డ్రగ్ కంట్రోలర్ జనరల్ (DCGI) రాజీవ్ సింగ్ రఘువంశీ, రాష్ట్రాలతో పాటు కేంద్ర పాలిత ప్రాంతాల డ్రగ్ కంట్రోలర్లకు లేఖ రాశారు. ఇందులో 35 అనుమతి లేని ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ (FDC) మందుల తయారీ, విక్రయాలు, పంపిణీ తక్షణమే నిలిపివేయాలని ఆదేశించారు. ఈ మందులను కేంద్ర డ్రగ్ నియంత్రణ సంస్థ (CDSCO) సురక్షత, ప్రభావిత పరీక్షలు చేయకుండానే కొంతకాలం క్రితం కొన్ని రాష్ట్రాలు అనుమతించాయి. తర్వాత వీటిని రద్దు చేయడం లేదా సంస్థలు స్వచ్ఛందంగా ఉపసంహరించుకున్నాయి.

**ఈ మందులతో వచ్చే సమస్యలు ఏంటంటే.**

ఈ మిశ్రమ మందులకు శాస్త్రీయంగా సరైన ఆధారాలు లేకపోవడం వల్ల రోగుల ఆరోగ్యంపై హానికర ప్రభావాలు పడే అవకాశం ఉంది. ఈ మందులు తీవ్రమైన సైడ్ ఎఫెక్ట్స్‌కి కారణమవుతాయని డీసీజీఐ హెచ్చరించింది. దీన్ని ప్రజారోగ్యానికి తీవ్రమైన ప్రమాదంగా పేర్కొన్నారు.

**లేఖలో ఏముంది?**

2024 ఏప్రిల్ 11న తేదీతో ఉన్న ఈ లేఖలో డీసీజీఐ ఈ వివరాలను పేర్కొంది. "కొన్ని మిశ్రమ మందులకు NDCT రూల్స్ 2019 ప్రకారం అవసరమైన పరీక్షలు నిర్వహించకుండానే తయారీ, విక్రయానికి అనుమతులు ఇచ్చినట్లు గమనించాం. ఇది రోగుల భద్రతను ప్రమాదంలోకి నెట్టేలా ఉంటుంది." అని రాసుకొచ్చారు.




**ఫార్మా కంపెనీల వాదన ఏంటంటే.?**

అయితే పలు రాష్ట్రాల్లో అనేక ఔషధాల కంపెనీలు తమకు స్థానిక డ్రగ్ లైసెన్సింగ్ అధికారుల నుంచి అనుమతులు లభించాయని చెబుతున్నాయి. తాము ఏ నియమాలను ఉల్లంఘించలేదని, అన్ని అనుమతులు లభించాకే మందులను తయారు చేశామని షోకాజ్ నోటీసుల సమయంలో కంపెనీలు సమాధానమిచ్చాయి.ఈ నేపథ్యంలోనే డీసీజీఐ కీలక ఆదేశాలను జారీ చేసింది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని డ్రగ్ నియంత్రణ అధికారులంతా తమ అనుమతి ప్రక్రియను సమీక్షించి, డ్రగ్స్ అండ్ కాస్మొటిక్స్ చట్టం NDCT నిబంధనలకు కచ్చితంగా అనుగుణంగా వ్యవహరించాలని తేల్చి చెప్పింది.



# పిల్లల పెంపకం ఎలా ఉండాలి
# పెరియర్ రామస్వామి



పెరియార్ ఈరోడ్ వేంకట రామస్వామి పూర్వపు మద్రాసు ప్రెసిడెన్సీలోని ఈరోడ్ పట్టణంలో 1879 వ సంవత్సరం సెప్టెంబర్ 17 వ తారీఖున జన్మించారు. ఈయన పెరియార్ గా, తంద్రై పెరియార్ గా, రామస్వామిగా, ఇ.వి.ఆర్.గా కూడా సుప్రసిద్ధులు. విద్యపై పెరియార్ మరియు అంబేద్కర్ లు ఒకే విధమైన వైఖరిని కలిగి ఉన్నారు, అది ప్రజలను విముక్తి చేయగల ఏకైక సాధనం.

పెరియర్ రామస్వామి పిల్లల పెంపకం ఎలా ఉండాలో చక్కగా సూచించారు. " మీ చెప్పు చేతల్లో పిల్లల్ని పెంచాలని, మీ మూర్ఖపు, మూఢాచారపు భావాల్ని వారికి అంటగట్టకండి ! దేవుడు వున్నాడని గుళ్ళూ, గోపురాలు తిప్పించి, వారిచే దండాలు, పూజలు చేయించకండి!! పిల్లల చదువు కోసం మీరు ఎంతైనా కష్టపడండి, అంతేగానీ అన్ని కష్టాల్ని ఆ కనిపించని దేవుడే తీర్చేస్తాడని, పిల్లలకి లేనిపోని భ్రమలు మాత్రం కల్పించి చెప్పకండి !!!

పిల్లల చదువు కోసం మీరు ఎంతైనా కష్టపడండి, అంతేగానీ అన్ని కష్టాల్ని ఆ కనిపించని దేవుడే తీర్చేస్తాడని, పిల్లలకి లేనిపోని భ్రమలు మాత్రం కల్పించి చెప్పకండి !!! దేవుడే వున్నాడని మీరు గాఢంగా నమ్మిస్తే, మీ పిల్లల్లో స్వంత వ్యక్తిత్వ వికాసం గానీ, స్వంత ఆలోచనా విధానం గానీ వుండదు అన్నిటికీ ఆ దేవుడు మీదే భారం వేసే బలహీనులై పోతారు !!!! పిల్లల్లో మేధావితనం పెరగాలి గానీ, భక్తి భావన పెరిగినా ప్రయోజనం లేదు.

నిజానికి దేవుడు వున్నాడా లేదా అని నిర్ణయించుకో వలసింది మీ పిల్లలే, ఉన్నాడు అనే ఓ అబద్ధమైన నమ్మకాన్ని మాత్రం మీరు కలిగించకండి! అప్పుడే మీ పిల్లలకు మీరు మేలు చేసినవారౌతారు !! స్వంత వ్యక్తిత్వం స్వంత మనస్తత్వం, స్వంత ఆలోచనా విధానం లేని వాళ్ళు యీ భూమ్మీద చాలా మంది వున్నారు - - వారిలో మీ పిల్లలు ఒకరిగా వుండ కూడదు ఆ మందలో కల్సిపోయి అసలే వుండ కూడదు !! మీ పిల్లలకు మీరు మొదట్నుంచీ నేర్ప వలసింది మంచి వ్యక్తిత్వం, మూఢ భక్తిత్వం మాత్రం కాదు !!! పుట్టినప్పుడు మీరు ఏ మతంలో పుట్టారో మీకు తెలుస్తుందా..? పెరుగుతున్న కొద్దీ మతం, కులం అన్న విషయాలు ఇటు తల్లిదండ్రులు, అటు సమాజం నూరిపోస్తుంది. చదువుకుని ఉద్యోగంలో స్థిరపడేవరకు కూడా మనం తల్లిదండ్రులు సమాజం నూరిపోసిన కుల,మత భావజాలం లోనే బతుకుతాము. 25-30 ఏళ్లు దాటాక ప్రతి వ్యక్తికి ఒక స్థిత ప్రజ్ఞత వస్తుంది. అప్పుడు చిన్నప్పటి నుండి నూరిపోసిన మూర్ఖపు భావాలన్నీ పటాపంచలు అయి మనదైన ఒక ప్రత్యేక వ్యక్తిత్వం, ఒక ప్రత్యేక దృక్పథం ఏర్పడుతుంది. ఆ దృక్పథమే మనల్ని సరైన లక్ష్యం నడిపిస్తుంది.

# పహల్గామ్ ఉగ్రవాద దాడిపై ప్రపంచ దౌత్యవేత్తలకు భారతదేశం పిలుపునిచ్చింది.



పుల్వామాలో 40 మంది సైనికులు మరణించిన ఫిబ్రవరి 2019 తర్వాత భారత గడ్డపై జరిగిన అత్యంత దారుణమైన దాడి వెనుక పాకిస్తాన్ హస్తం ఉందని నిరూపించడానికి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని భారతదేశం చెబుతోంది.

పహల్గామ్ ఉగ్రవాద దాడి గురించి ప్రభుత్వం అమెరికా మరియు యునైటెడ్ కింగ్‌డమ్, ఇటలీ, ఫ్రాన్స్ మరియు జర్మనీతో సహా యూరోపియన్ దేశాల సీనియర్ దౌత్యవేత్తలకు వివరించింది .

జపాన్, ఖతార్, చైనా, కెనడా మరియు రష్యా దేశాల దౌత్యవేత్తలు కూడా హాజరయ్యారు.

గత 48 గంటల్లో భారతదేశం యొక్క స్థానం మరియు సంఘటనల గురించి, అలాగే ఢిల్లీ యొక్క మొదటి ప్రతిస్పందన - వీసాల రద్దు మరియు సింధు జల ఒప్పందాన్ని నిలిపివేయడం వంటి దౌత్య చర్యల గురించి వారికి వివరించబడింది .

విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ 30 నిమిషాల పాటు జరిగిన సమావేశానికి నాయకత్వం వహించారు, దశాబ్దాలలో పౌరులపై జరిగిన అత్యంత దారుణమైన ఉగ్రవాద దాడిలో పాకిస్తాన్ ప్రమేయాన్ని సూచించే విషయాలను పంచుకున్నారు.

ఈ దాడిలో పాక్ ప్రమేయాన్ని రక్షణ నిపుణుడు మేజర్ జనరల్ యష్ మోర్ (రిటైర్డ్) కూడా ఎత్తి చూపారు. ఈ దాడికి సైనిక స్థాయి శిక్షణ అవసరమని, ఇది ISI యొక్క ముఖ్య లక్షణం అని ప్రముఖ మీడియాతో అన్నారు. బీహార్‌లో జరిగిన ఒక ప్రభుత్వ కార్యక్రమంలో ప్రధానమంత్రి మాట్లాడుతూ, "భారతదేశం ప్రతి ఉగ్రవాదిని మరియు వారి వెనుక ఉన్నవారిని గుర్తించి శిక్షిస్తుందని నేను ప్రపంచానికి చెబుతున్నాను" అని చెప్పినప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాదులను అప్రమత్తం చేశారు.

ఈ దాడి వెనుక పాకిస్తాన్ హస్తం ఉందని నిరూపించడానికి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని భారత భద్రతా సంస్థలు తెలిపాయి. ఫిబ్రవరి 2019లో పుల్వామాలో 40 మంది సైనికులు మరణించిన తర్వాత భారత గడ్డపై జరిగిన అత్యంత దారుణమైన దాడి ఇదేనని పేర్కొంది.

ఆ దాడి నిషేధిత జైషే మొహమ్మద్ ఉగ్రవాద సంస్థ చేసింది. ఈ దాడిని పాకిస్తాన్ కేంద్రంగా పనిచేస్తున్న మరో నిషేధిత సంస్థ లష్కరే తోయిబా ప్రతినిధి ది రెసిస్టెన్స్ ఫ్రంట్ నిర్వహించింది.

దాడికి పాల్పడిన కొంతమంది ఉగ్రవాదుల స్కెచ్‌లు విడుదలయ్యాయి .

దాడి వార్త తెలియగానే, ప్రపంచం మద్దతు మరియు సంతాప సందేశాలను వెలువరించింది. అమెరికా మరియు EU కాకుండా, బ్రెజిల్, ఇజ్రాయెల్, రష్యా మరియు చైనా కూడా ఈ హత్యలను ఖండించడంలో ఐక్యంగా ఉన్నాయి.

# ముష్కరులు కోసం వేట మొదలైంది
# రంగంలోకి దిగిన మోడీ టీం

పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత భారతదేశం 1960 సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయడం మరియు అట్టారి ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్‌ను తక్షణమే మూసివేయడం వంటి అనేక బలమైన చర్యలు తీసుకుంది. భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ (CCS) 23-4-2005 సాయంత్రం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నివాసంలో జరిగిన సమావేశంలో మొత్తం భద్రతా పరిస్థితిని సమీక్షించింది మరియు అన్ని దళాలను అధిక నిఘా ఉంచాలని ఆదేశించింది

న్యూఢిల్లీలో 23-4-2005 రాత్రి విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ మీడియాతో మాట్లాడుతూ, సార్క్ వీసా మినహాయింపు పథకం (SVES) వీసాల కింద పాకిస్తానీ పౌరులు భారతదేశానికి ప్రయాణించడానికి అనుమతించబడరని అన్నారు. గతంలో పాకిస్తానీ జాతీయులకు జారీ చేయబడిన ఏవైనా SVES వీసాలు రద్దు చేయబడతాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం SVES వీసా కింద భారతదేశంలో ఉన్న ఏ పాకిస్తానీ జాతీయుడైనా భారతదేశం విడిచి వెళ్ళడానికి 48 గంటల సమయం ఉందని ఆయన అన్నారు. న్యూఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషన్‌లోని రక్షణ/సైనిక, నావికా మరియు వైమానిక సలహాదారులను పర్సోనా నాన్ గ్రాటాగా ప్రకటించారని విదేశాంగ కార్యదర్శి తెలియజేశారు. వారు భారతదేశం విడిచి వెళ్ళడానికి ఒక వారం సమయం ఉందని ఆయన నొక్కి చెప్పారు. ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషన్ నుండి భారతదేశం తన సొంత రక్షణ/నేవీ/వైమానిక సలహాదారులను ఉపసంహరించుకుంటుంది. సంబంధిత హైకమిషన్లలోని ఈ పోస్టులను రద్దు చేసినట్లుగా భావిస్తున్నట్లు శ్రీ మిస్త్రీ పేర్కొన్నారు.




మే 1 నాటికి మరిన్ని తగ్గింపుల ద్వారా హైకమిషన్ల మొత్తం సంఖ్యను ప్రస్తుత 55 నుండి 30కి తగ్గిస్తామని విదేశాంగ కార్యదర్శి తెలిపారు. పహల్గామ్‌లో మంగళవారం జరిగిన ఉగ్రవాద దాడి గురించి ప్రధానమంత్రి మోడీ అధ్యక్షతన జరిగిన సిసిఎస్‌కు వివరంగా వివరించబడిందని మిస్టర్ మిస్త్రీ చెప్పారు. సిసిఎస్‌కు ఇచ్చిన బ్రీఫింగ్‌లో, ఉగ్రవాద దాడికి సరిహద్దు సంబంధాలను బయటకు తీసుకువచ్చారు. జమ్మూ కాశ్మీర్‌లో ఎన్నికలు విజయవంతంగా నిర్వహించడం మరియు ఆర్థిక వృద్ధి మరియు అభివృద్ధి వైపు దాని స్థిరమైన పురోగతి నేపథ్యంలో ఈ దాడి జరిగిందని గమనించారు. సిసిఎస్ ఈ దాడిని తీవ్రంగా ఖండించింది మరియు బాధితుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసింది మరియు గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆశించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక ప్రభుత్వాల నుండి బలమైన మద్దతు మరియు సంఘీభావం వ్యక్తమయ్యాయి, అవి ఈ ఉగ్రవాద దాడిని నిర్ద్వంద్వంగా ఖండించాయి. ఉగ్రవాదం పట్ల ఎలాంటి సహనాన్ని ప్రతిబింబించే ఇటువంటి భావాలకు CCS తన ప్రశంసలను నమోదు చేసింది.

# పాకిస్తాన్‌పై భారతదేశం 5 పాయింట్ల చర్య




పాకిస్తాన్ నుండి పనిచేస్తున్న ఉగ్రవాద గ్రూపులతో ముడిపడి ఉన్న ఈ దాడికి ప్రతిస్పందనగా, భారతదేశం పాకిస్తాన్ మౌలిక సదుపాయాలు, దౌత్య ఉనికి మరియు సరిహద్దుల గుండా కదలికలను లక్ష్యంగా చేసుకుని 5-పాయింట్ల కార్యాచరణ ప్రణాళికను అమలు చేసింది .

**1. సింధు జలాల ఒప్పందం సస్పెన్షన్**

రెండు దేశాల మధ్య నదీ జలాల భాగస్వామ్యాన్ని నియంత్రించే పాకిస్తాన్‌తో సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయాలని భారతదేశం నిర్ణయించింది. సరిహద్దు ఉగ్రవాదానికి పాకిస్తాన్ తన మద్దతును నిలిపివేసే వరకు ఈ సస్పెన్షన్ అమలులో ఉంటుంది. 1960లో సంతకం చేయబడిన సింధు జలాల ఒప్పందం చాలా కాలంగా భారతదేశం-పాకిస్తాన్ సంబంధాలకు మూలస్తంభంగా ఉంది మరియు ఈ నిర్ణయం దౌత్య సంబంధాలలో గణనీయమైన మార్పును సూచిస్తుంది.

**2. అట్టారి-వాఘా బోర్డర్ చెక్ పోస్ట్ మూసివేత**

భారతదేశం ఈ మార్గం ద్వారా సరిహద్దు దాటే అన్ని మార్గాలను మూసివేసింది. ఇందులో ప్రజలు మరియు వస్తువుల రాకపోకలను నిలిపివేయడం కూడా ఉంది. ఇప్పటికే చెల్లుబాటు అయ్యే పత్రాలతో దాటిన వ్యక్తులు 01 మే 2025 నాటికి తిరిగి రావడానికి అనుమతించబడతారు. ఈ ప్రధాన భూ రవాణా కేంద్రం మూసివేయడం వలన సరిహద్దు దాటే కదలికలను మరింత నియంత్రించడం మరియు పాకిస్తాన్‌కు బలమైన సందేశాన్ని పంపడం లక్ష్యంగా పెట్టుకుంది.

**3.పాకిస్తాన్ జాతీయులకు సార్క్ వీసా మినహాయింపు పథకం (SVES) రద్దు**

దౌత్యపరమైన మార్పిడికి పెద్ద దెబ్బగా, భారతదేశం పాకిస్తానీ జాతీయులకు సార్క్ వీసా మినహాయింపు పథకాన్ని (SVES) నిలిపివేసింది. గతంలో జారీ చేసిన అన్ని SVES వీసాలు రద్దు చేయబడినట్లు పరిగణించబడ్డాయి. ఇంకా, ఈ పథకం కింద ప్రస్తుతం భారతదేశంలో ఉన్న పాకిస్తానీ జాతీయులు దేశం విడిచి వెళ్లడానికి కఠినమైన 48 గంటల గడువు ఇవ్వబడింది.

**4. పాకిస్తాన్ సైనిక సలహాదారుల బహిష్కరణ**

న్యూఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషన్‌లో ఉన్న పాకిస్తాన్ సైనిక, నావికా మరియు వైమానిక సలహాదారులందరినీ భారతదేశం బహిష్కరించింది . ఈ సిబ్బందిని పర్సోనా నాన్ గ్రాటాగా ప్రకటించారు మరియు ఒక వారంలోపు భారతదేశం నుండి ఖాళీ చేయాలి. దీనికి ప్రతిస్పందనగా, భారతదేశం ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషన్ నుండి తన సొంత సైనిక సలహాదారులను కూడా ఉపసంహరించుకుంటుంది. ఈ పరస్పర చర్య రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలను విస్తృతంగా తగ్గించడంలో భాగం.

**5. దౌత్య సిబ్బంది తగ్గింపు**

ద్వైపాక్షిక దౌత్య సంబంధాలను తగ్గించే నిరంతర ప్రయత్నంలో భాగంగా, పాకిస్తాన్‌లోని భారత హైకమిషన్ మొత్తం బలాన్ని తగ్గిస్తున్నట్లు భారతదేశం ప్రకటించింది. ఇస్లామాబాద్‌లో దౌత్య సిబ్బంది సంఖ్య 01 మే 2025 నాటికి 30కి తగ్గించబడుతుంది, ఇది ప్రస్తుత 55 నుండి తగ్గుతుంది. ఈ తగ్గింపు రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక పరస్పర చర్యల పరిధిని మరింత పరిమితం చేస్తుంది.

# పహల్గామ్ ఉగ్రవాద దాడిలో మరణించిన వ్యక్తుల జాబితా

## Particulars of Deceased persons

| S. No | Name of the deceased | Parentage | Residence | sex |
|---|---|---|---|---|
| 1. | Sushil Nathyal | Jairaid Nathaly | Indore (831993461) | Male |
| 2. | Syed Adil Hussain Shah | Syed Hyder Shah | Hapatnard Tehsil Pahalgam | Male |
| 3. | Hemant Suhas Joshi | Durav Joshi | Tami Mumbai | Male |
| 4. | Vinay Narwal | Rajesh Narwal | Karnal Haryana | Male |
| 5. | Atul Shrikant Moni | Sri Ram Achal CHS | O Danyal Cross Road West near Samrat Hotel Thakurwadi Dombli West Maharashtra | Male |
| 6. | Neeraj Udhawani | Pradeep Kumar | Uttarakhand | Male |
| 7. | Bitan Adhikari | Brewer Adhikari, | Vishnu Kolkata | Male |
| 8. | Sudeep Neupane | Kushal Raj Neupane | Batwali Ropandi, Nepal | Male |
| 9. | Shubham Dwivedi | Manoj Dwivedi | Sham Nagar Kanpur City U. P | Male |
| 10. | Prashant Kumar Satpathi | Baleshwar (9338146180) | Malashwar Odesa | Male |
| 11. | Manish Ranjan (Excise Inspector) | Manglesh K.R. Misra | Bihar | Male |
| 12. | N. Ramachandra | Narayan Memon | Kochi Kerala | Male |
| 13. | Sanjay Lakshman Lali | Lakshman Lali | Thane Mumbai | Male |
| 14. | Dinesh Agarwal | PC Agarwal | Chandigarh | Male |
| 15. | Sameer Guhar | Shahi Guhar | Kolkata | Male |
| 16. | Dileep Dasali | | Panveel Mumbai | Male |
| 17. | J. Sachandra Moli | | Pandoranguram, Vishakhapatnam | Male |
| 18. | Madhusudan Somisetty | Trilupala Somisetty | Bangalore | Male |
| 19. | Santosh Jaghda | Ek Nath Jaghda | Pune Maharashtra | Male |
| 20. | Manju Nath Rao | Mahaballha Roa | Karnataka | Male |
| 21. | Kastuba Ganvotay | | Pune Maharashtra | Male |
| 22. | Bharat Bhushan | Chana Virapa | Sunder Naga Bengaluru | Male |
| 23. | Sumit Parmar | Yatesh Parmar | Bhavnagar Gujrat | Male |
| 24. | Yatesh Parmar | Father of Sumit Parmar | Bhavnagar Gujrat | Male |
| 25. | Tagehalying (employee of Airforce) | | Zero Arunachal Pradesh (9682615832) | Male |
| 26. | Shaileshbhai H. Himmatbhai Kalathia | | Surat Gujrat | |

# అసలు సింధు జలాల ఒప్పందం అంటే ఏమిటీ

## ఇదే జరిగితే పాకిస్తాన్ దేశం ఎడారిగా మారడం ఖాయం..


- **పాకిస్తాన్ జీవనాడి ''సింధు జలాల ఒప్పందం''ని రద్దు**
- **రక్తం, నీరు కలిసి ప్రవహించలేవు - మోదీ**

మంగళవారం 22-4-2025 జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్‌లో సాధారణ టూరిస్టులను టార్గెట్ చేసుకుని ముష్కరులు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు తామే పాల్పడినట్లుగా పాక్ ప్రేరేపిత లష్కరే తోయిబా ప్రాక్సీ సంస్థ "ది రెసిస్టెన్స్ ఫ్రంట్(టీఆర్ఎఫ్)" ఉగ్రసంస్థ ప్రకటించింది. ఈ దాడికి సంబంధించి పాకిస్తాన్ ప్రమేయాన్ని భారత ఇంటెలిజెన్స్ సంస్థలు కనుగొన్నాయి. ఈ మేరకు పహల్గామ్ దాడికి ప్రతీకారంగా భారత్ తన చర్యల్ని మొదలుపెట్టింది. పాకిస్తాన్ జీవనాడి అయిన సింధు నదికి సంబంధించి "సింధు జలాల ఒప్పందం"ని రద్దు చేసుకుంటున్నట్లు ప్రకటించింది.

సీమాంతర ఉగ్రవాదాన్ని పోషిస్తున్న పాకిస్తాన్‌కి గతంలో చాలా సార్లు భారత్ అవకాశం ఇచ్చింది. సాధారణ ప్రజల్ని ఇబ్బంది పెట్టొద్దని సింధు నది జలాల జోలికి వెళ్లలేదు. అయితే, గతంలో ఒకసారి ప్రధాని మోడీ మాట్లాడుతూ.. రక్తం, నీరు కలిసి ప్రవహించలేవు అంటూ ఈ ఒప్పందం గురించి మాట్లాడారు. తాజాగా, పహల్గామ్ ఘటన తర్వాత పాకిస్తాన్‌కి దిమ్మతిరిగే షాక్ ఇచ్చారు. ఈ చర్య వల్ల పాకిస్తాన్ ఎడారిగా మారడం ఖాయం. సింధు నది జలాలపైనే పంజాబ్, సింధ్ వంటి రాష్ట్రాలు ఆధారపడి ఉన్నాయి.

### ఏమిటీ సింధు జలాల ఒప్పందం..?

సింధూ నదీ జలాలపై 1960లో అప్పటి భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, పాక్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్‌లు వరల్డ్ బ్యాంక్ మధ్యవర్తిత్వంలో ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం.. భారత్‌కి తూర్పు నదులు బియాస్, రావి, సట్లేజ్‌లపై, పాకిస్తాన్‌కి



పడమర నదులైన సింధు, చీనాబ్, జీలం నదులపై నియంత్రణ ఉంటుంది. ఈ ఒప్పందం వల్ల 80 శాతం నీటిని పాక్ వినియోగించుకుంటోంది.


పలు సందర్భాల్లో ఈ ఒప్పందం వివాదాస్పదమైంది. ఈ ఒప్పందం వల్ల భారత్ కన్నా పాకిస్తాన్ ఎక్కువ లబ్ధి పొందిందనే వాదన కూడా ఉంది. 2016 ఉరీ ఉగ్రదాడి తర్వాత భారత ప్రధాని నరేంద్రమోడీ.. "రక్తం, నీరు కలిసి ప్రవహించలేవు" అని వ్యాఖ్యానించారు. 2023లో ఈ ఒడంబడికపై మళ్లీ చర్చించాల్సిందిగా భారత్ అధికారికంగా పాకిస్తాన్‌కి తెలియజేసింది. అయితే, పాక్ మాత్రం పాత ఇండస్ వాటర్ ట్రిటీ నిర్దేశించిన విధానాలకు కట్టుబడి ఉండాలనే కోరికను వ్యక్తం చేసింది.



పాకిస్తాన్ ఇప్పటికే భూగర్భ జలాల క్షీణతను ఎదుర్కొంటోంది మరియు సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయడం భవిష్యత్తులో దాని ప్రభావాన్ని చూపుతుంది

### ఇదే జరిగితే పాక్ ఎడారి:

ప్రపంచంలో అతి తక్కువ నీటి వనరులు ఉన్న దేశాల్లో పాకిస్తాన్ ఒకటి. ఈ దేశానికి సింధు నదీ జలాలే ప్రధాన వనరు. వ్యవసాయంపై ఆధారపడిన ఈ దేశంలో ఈ నదీ జలాలు అత్యంత కీలకం. అయితే, ఈ నదీ జలాలను కేవలం పంజాబ్ మాత్రమే సమర్థంగా వినియోగించుకుంటోంది. బలూచిస్తాన్, ఖైబర్ ఫఖ్తుంఖ్వా, సింధ్ ప్రాంతాలు అతి తక్కువ నీటి వనరులు కలిగిన ప్రాంతాలుగా ఉన్నాయి. ఒక వేళ భారత్ నుంచి వెళ్లే ఈ నదీ జలాల విషయంలో మన ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుంటే, పాకిస్తాన్ ఏడారిగా మారడం ఖాయం. పలు సందర్భాల్లో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు భారత్‌పై దాడులు చేసినా, భారత్‌పై యుద్ధానికి తెగబడిని కూడా మన దేశం ఎప్పుడూ ఈ నది జలాల విషయాన్ని ప్రస్తావించలేదు. కానీ, ప్రస్తుతం మోడీ సర్కార్ ఉగ్రవాదంపై పాక్ తీరను ఉపేక్షించలేమని ఒప్పందాన్ని రద్దు చేసింది.





దాయాది దేశం పాకిస్తాన్ భారత్‌పైకి ఉగ్రవాదాన్ని ఉసిగొల్పుతూనే ఉంది. మంగళవారం జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్‌లో సాధారణ టూరిస్టులను టార్గెట్ చేసుకుని ముష్కరులు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో 28 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు తామే పాల్పడినట్లుగా పాక్ ప్రేరేపిత లష్కరే తోయిబా ప్రాక్సీ సంస్థ "ది రెసిస్టెన్స్ ఫ్రంట్(టీఆర్ఎఫ్)" ఉగ్రసంస్థ ప్రకటించింది. ఈ దాడికి సంబంధించి పాకిస్తాన్ ప్రమేయాన్ని భారత ఇంటెలిజెన్స్ సంస్థలు కనుగొన్నాయి.

# ఉగ్రవాదులకు మోదీ స్ట్రాంగ్ వార్నింగ్




పహల్గామ్లో నరమేధం సృష్టించిన ఉగ్రవాదులకు ప్రధాని మోదీ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. అమాయకులైన ప్రజలను ఉగ్రవాదులు అతికిరాతకంగా చంపేశారు. ఈ దుర్మార్గమైన దాడులకు తెగబడ్డవారు ఎక్కడున్నా తీసుకొచ్చి మట్టిలో కలిపేసే సమయం వచ్చింది. ఉగ్రవాదులు కలలో కూడా ఊహించని విధంగా వారిని శిక్షిస్తాం. దాడులకు పాల్పడినవారు భారీ మూల్యం చెల్లించుకుంటారు' అని బిహార్ సభలో మోదీ హెచ్చరించారు



**పహల్గామ్ దాడిపై చర్చించడానికి ప్రధాని మోదీ నివాసంలో ఉన్నత భద్రతా కమిటీ సమావేశమైంది**

# ప్రతి భారతీయుడు భారత రాజ్యాంగం గురించి తెలుసుకోవాలి


**ఉగాది 2025 నుండి ఉగాది 2026 వరకు విడతల వారీగా తెలుసుకుందాం**

**2**

ప్రాథమిక హక్కుల లక్షణాలు

- ప్రాథమిక హక్కులు, వాటిని అమలు చేసే విధానంలో సాధారణ చట్టపరమైన హక్కులకు భిన్నంగా ఉంటాయి. చట్టపరమైన హక్కు ఉల్లంఘించబడితే, బాధిత వ్యక్తి దిగువ కోర్టులను దాటవేసి నేరుగా సుప్రీంకోర్టును సంప్రదించలేరు. అతను లేదా ఆమె ముందుగా దిగువ కోర్టులను ఆశ్రయించాలి.
- కొన్ని ప్రాథమిక హక్కులు అన్ని పౌరులకు అందుబాటులో ఉండగా, మిగిలినవి అన్ని వ్యక్తులకు (పౌరులు మరియు విదేశీయులు) అందుబాటులో ఉన్నాయి.
- ప్రాథమిక హక్కులు సంపూర్ణ హక్కులు కావు. వాటికి సహేతుకమైన పరిమితులు ఉన్నాయి, అంటే అవి రాష్ట్ర భద్రత, ప్రజా నైతికత మరియు మర్యాద మరియు విదేశీ దేశాలతో స్నేహపూర్వక సంబంధాల షరతులకు లోబడి ఉంటాయి.
- అవి న్యాయబద్ధమైనవి, అంటే అవి కోర్టుల ద్వారా అమలు చేయబడతాయని అర్థం. ప్రాథమిక హక్కుల ఉల్లంఘన విషయంలో ప్రజలు నేరుగా సుప్రీంకోర్టును సంప్రదించవచ్చు.
- రాజ్యాంగ సవరణ ద్వారా పార్లమెంటు ప్రాథమిక హక్కులను సవరించవచ్చు, కానీ ఆ సవరణ రాజ్యాంగం యొక్క ప్రాథమిక నిర్మాణాన్ని మార్చకపోతే మాత్రమే .
- జాతీయ అత్యవసర పరిస్థితిలో భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులను నిలిపివేయవచ్చు. కానీ, ఆర్టికల్ 20 మరియు 21 కింద హామీ ఇవ్వబడిన హక్కులను నిలిపివేయలేము.

యుద్ధ చట్టం లేదా సైనిక పాలన కింద ఉంచబడిన ప్రాంతంలో ప్రాథమిక హక్కుల దరఖాస్తును పరిమితం చేయవచ్చు.




**పౌరులకు మాత్రమే అందుబాటులో ఉన్న ప్రాథమిక హక్కులు**

భారత రాజ్యాంగంలోని పౌరులకు మాత్రమే అందుబాటులో ఉన్న ప్రాథమిక హక్కుల జాబితా క్రిందిది (విదేశీయులకు కాదు):

1. జాతి, మతం, కులం, లింగం లేదా జన్మస్థలం ఆధారంగా వివక్షతను నిషేధించడం (ఆర్టికల్ 15).
2. ప్రభుత్వ ఉద్యోగ విషయాలలో అవకాశాల సమానత్వం (ఆర్టికల్ 16).
3. స్వేచ్ఛ రక్షణ: (ఆర్టికల్ 19)
    - ప్రసంగం మరియు వ్యక్తీకరణ
    - అసోసియేషన్
    - అసెంబ్లీ
    - ఉద్యమం
    - నివాసం
    - వృత్తి

- మైనారిటీల సంస్కృతి, భాష మరియు లిపి రక్షణ (ఆర్టికల్ 29).
- విద్యా సంస్థలను స్థాపించి, నిర్వహించే మైనారిటీల హక్కు (ఆర్టికల్ 30

**భాగం IV- ఆర్టికల్ 36-51**

మన రాష్ట్ర విధానం యొక్క ఆదేశిక సూత్రాలు: మన రాజ్యాంగంలోని భాగం IV (ఆర్టికల్స్ 36-51) రాష్ట్ర విధానం యొక్క ఆదేశిక సూత్రాలను వివరిస్తుంది. ఇందులో ఏకరీతి పౌర నియమావళి అమలు, అంటరానితనాన్ని రద్దు చేయడం మరియు ఏ రూపంలోనైనా దాని ఆచారాన్ని నిషేధించడం మరియు మహిళలపై చట్టపరమైన వైకల్యాలను తొలగించడం మొదలైనవి ఉన్నాయి.

మన రాష్ట్ర విధానంలోని ఆదేశిక సూత్రాలు ఏమిటి?

మన రాజ్యాంగంలోని ఆర్టికల్ 36-51 ఇలా చెబుతోంది:

"రాజ్యాంగంలోని IVవ భాగంలో పేర్కొన్న రాష్ట్ర విధాన ఆదేశిక సూత్రాలు పూర్తి మరియు స్వతంత్ర రాష్ట్ర విధాన సూత్రాలుగా ఉండాలి, వీటిని రాష్ట్రం గుర్తించి పాటించాలి మరియు అన్ని విషయాలలో ప్రభుత్వ ప్రాథమిక విధానాన్ని ఏర్పరుస్తుంది."

మరో మాటలో చెప్పాలంటే, ఆర్టికల్ 36-51 అన్ని రాష్ట్ర విభాగాలు, అంటే కార్యనిర్వాహక, శాసనసభ మరియు న్యాయవ్యవస్థ, వివిధ రంగాలకు సంబంధించి పనిచేసేటప్పుడు ఈ సూత్రాలను పాటించాలని నిర్దేశిస్తుంది.

మన రాష్ట్ర విధానం యొక్క ఆదేశిక సూత్రాల లక్ష్యం:

మన రాష్ట్ర విధానంలోని ఆదేశిక సూత్రాలు ప్రాథమిక హక్కులను నిర్ధారిస్తాయి మరియు వాటి ఉల్లంఘనను నిరోధిస్తాయి. అవి దాదాపు ఒక రకమైన చట్టపరమైన పట్టీ లాంటివి, వీటిని కొన్ని విషయాలలో వాటిని అమలు చేసే ఏదైనా ధోరణిని తనిఖీ చేయడానికి ఉపయోగించవచ్చు, కానీ అదే సమయంలో హక్కు ఉల్లంఘించబడని ప్రాంతాలలో ఎప్పుడూ ఇబ్బందిని సృష్టించవు. ఆదేశిక సూత్రాలను 'ఒక విధంగా' విద్యా సాధనాలుగా పరిగణిస్తారు మరియు అందువల్ల వాటికి ఎక్కువ కఠినమైన చట్టపరమైన విలువ లేదు. అయితే, భారతదేశంలో పాలసీని రూపొందించడంలో అవి ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. లేకపోతే, ఈ సూత్రాలను ఉల్లంఘిస్తే, రాజ్యాంగ సంక్షోభానికి లేదా రాష్ట్ర అధికారుల ఉల్లంఘనకు వ్యతిరేకంగా ఏదైనా రకమైన పెద్ద ఇబ్బందులకు దారితీస్తుంది. ఈ సూత్రాలు ప్రధానంగా ఈ క్రింది విషయాలకు సంబంధించినవి:

రాష్ట్ర విధాన నిర్దేశక సూత్రాల జాబితా

- ఆర్టికల్ 36- "రాష్ట్రం" ని నిర్వచిస్తుంది.
  భారత రాజ్యాంగంలోని ఆర్టికల్
- 37-పార్ట్ IV ఏ న్యాయస్థానంలోనూ అమలు చేయబడదు.
- ఆర్టికల్ 38-సామాజిక, రాజకీయ మరియు ఆర్థిక న్యాయం.
- ఆర్టికల్ 39-పాలసీ సూత్రాలు.
- ఆర్టికల్ 39A- ఉచిత న్యాయ సహాయం.
- ఆర్టికల్ 40-పంచాయతీల సంస్థ.
- ఆర్టికల్ 41-సంక్షేమ ప్రభుత్వం.
- ఆర్టికల్ 42-న్యాయమైన మరియు మానవీయ పని మరియు ప్రసూతి సహాయాన్ని పొందడం.
- ఆర్టికల్ 43-న్యాయమైన వేతనాలు మరియు మంచి జీవన ప్రమాణాలు.
- ఆర్టికల్ 43-A- నిర్వహణలో కార్మికుల భాగస్వామ్యం.
- ఆర్టికల్ 43-బి-సహకార సంఘాల ప్రమోషన్.
- ఆర్టికల్ 44-యూనిఫాం సివిల్ కోడ్.
- ఆర్టికల్ 45-శిశువు మరియు శిశు సంరక్షణ.
- ఆర్టికల్ 46-ఎస్సీలు, ఎస్టీలు మరియు ఇతర బలహీన వర్గాల దోపిడీ నుండి రక్షణ.
- ఆర్టికల్ 47-పోషకాహారం, జీవన ప్రమాణాలు మరియు ప్రజారోగ్యం.
- ఆర్టికల్ 48-శాస్త్రీయ వ్యవసాయం మరియు పశుపోషణ.

- ఆర్టికల్ 48-ఎ-పర్యావరణం మరియు వన్యప్రాణుల రక్షణ.
- ఆర్టికల్ 49-జాతీయ ప్రాముఖ్యత కలిగిన స్మారక చిహ్నాలు, ప్రదేశాలు మరియు వస్తువుల రక్షణ.
- ఆర్టికల్ 50-న్యాయవ్యవస్థ కార్యనిర్వాహక శాఖ నుండి వేరుగా ఉండాలి.
- ఆర్టికల్ 51-రాజ్యం అంతర్జాతీయ శాంతి మరియు భద్రతను ప్రోత్సహించాలి.

మన రాష్ట్ర విధానం యొక్క ఆదేశిక సూత్రాల విధులు:

1) ప్రాథమిక హక్కులకు అనుబంధంగా పనిచేస్తుంది.

2) ప్రాథమిక హక్కులను ఉల్లంఘన నుండి రక్షించండి.

3) ప్రాథమిక హక్కులు మరియు ఆదేశిక సూత్రాల మధ్య సమతుల్య పనితీరును నిర్వహించండి.

4) భారతదేశానికి ఏకరీతి పౌర నియమావళిని రూపొందించడానికి ఆధారం అవ్వండి.

5) అంటరానితనం వంటి సామాజిక దురాచారాలను తొలగించడానికి రాజ్యాంగ సవరణలకు ఆధారం అవ్వండి.

6) స్థానిక ప్రభుత్వ సంస్థలు, గ్రామ పంచాయతీలు, మునిసిపల్ వార్డులు మొదలైన వాటిలో ప్రజల స్వయం పాలనను నిర్ధారించడానికి ఒక సాధనంగా ఉపయోగించబడాలి.

మన రాష్ట్ర విధానంలోని ఆదేశిక సూత్రాలు ప్రాథమిక హక్కుల నుండి ఎలా భిన్నంగా ఉంటాయి:

మన రాష్ట్ర విధానం యొక్క ఆదేశిక సూత్రాలు మరియు ప్రాథమిక హక్కుల మధ్య ఈ క్రింది విధాలుగా తేడా ఉంది:

(ఎ) ఆదేశిక సూత్రాలు మన రాజ్యాంగం యొక్క ప్రాథమిక నిర్మాణంలో భాగం.

(బి) ప్రాథమిక హక్కులను సవరించవచ్చు, కానీ ఆదేశిక సూత్రాలను సవరించలేము.

(సి) ఉల్లంఘన జరిగితేనే ప్రాథమిక హక్కులు అమలు చేయబడతాయి, కానీ ఆదేశిక సూత్రాలకు అలాంటి అమలు ఉండదు.

(డి) ప్రాథమిక హక్కులు అన్ని పౌరులకు అందుబాటులో ఉన్నాయి మరియు ఏ కోర్టు ద్వారానైనా అమలు చేయబడతాయి, కానీ మన రాష్ట్ర విధానం యొక్క ఆదేశిక సూత్రాలు కొన్ని సామాజిక తరగతులు లేదా సమూహాలకు మాత్రమే వర్తిస్తాయి.

(ఇ) ప్రజా సంక్షేమం దృష్ట్యా ప్రాథమిక హక్కులను పరిమితం చేయవచ్చు, కానీ ఆదేశిక సూత్రాలను పరిమితం చేయలేము.

(ఎఫ్) ప్రాథమిక హక్కులు న్యాయబద్ధమైనవి, కానీ ఆదేశిక సూత్రాలు న్యాయబద్ధమైనవి కావు.

ఆదేశిక సూత్రాలపై ప్రాథమిక హక్కుల ఆధిపత్యం:


ప్రాథమిక హక్కులకు ముందు "ఆదేశిక సూత్రాలు" అనే పేరుతో ఆర్టికల్ 36 మన రాజ్యాంగంలో చేర్చబడింది. ఎందుకంటే మన దేశంలో మరియు మన వ్యవస్థాపక పితామహులలో ప్రాథమిక హక్కుల ఆదేశిక సూత్రాలు మన రాజ్యాంగంలో ప్రాథమిక స్థానాన్ని కలిగి ఉండాలా వద్దా అనే దానిపై అనేక చర్చలు మరియు చర్చలు జరిగాయి. ప్రాథమిక హక్కులను ఉల్లంఘన నుండి రక్షించడానికి ఏది అత్యంత ముఖ్యమైన మరియు ప్రభావవంతమైన పద్ధతి అనే దానిపై చర్చ జరిగింది. చివరికి, రెండింటినీ ప్రాథమికంగా పరిగణించాలని, కానీ ఎల్లప్పుడూ ప్రాధాన్యతా నియమం ఉండాలని నిర్ణయించారు.

అందువల్ల, మనకు ప్రాథమిక హక్కులు అత్యున్నతమైనవి, కానీ ఆదేశిక సూత్రాలు వాటికి అనుబంధంగా మరియు పరిపూరకంగా ఉండే అత్యున్నత ప్రాధాన్యత నియమం ఉంది. ఆర్టికల్ 40-A, పార్ట్ IV ప్రకారం ఆదేశిక సూత్రాలు మన రాజ్యాంగం యొక్క ప్రాథమిక నిర్మాణంలో ఒక భాగంగా ఉన్నాయి. ప్రాథమిక హక్కులు మరియు ఆదేశిక సూత్రాల మధ్య ఆధిపత్యం మరియు ప్రాధాన్యత అనే అంశంపై, మనకు రాజ్యాంగం ఏర్పడి 70 సంవత్సరాలు గడిచినప్పటికీ, ఆదేశిక సూత్రాల ప్రాముఖ్యతపై ఎవరికీ విభేదాలు ఉన్నట్లు అనిపించదు.

కాకినాడ జిల్లా వార్తలు

# అధికారుల కనుసన్నల్లో అక్రమ కట్టడాలు

**అనుమతులకు.. చేతివాటం - చేయి తడిపితేనే పని..**




నగర పాలక సంస్థ పరిధిలో అక్రమ కట్టడాలు అధికమయ్యాయి. పచ్చ చొక్కాల పైరవీలు, కాసుల కక్కుర్తి వెరశి బిల్డింగ్ ఇనస్పెక్టర్లు చక్రం తిప్పుతున్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం భవన యజమానులు భవన నిర్మాణాలు చేయాలి, కాని అధికారులు కాసులకు కక్కుర్తి పడి, నిబంధనలు తుంగలో త్రొక్కి భవన యజమానులు యద్ధేచ్ఛగా భవన నిర్మాణాలు చేపడుతున్నారు. భవన నిర్మాణం చేసేటప్పుడు గ్రౌండ్ ఫ్లోర్ పార్కింగ్ స్థలంగా బిల్డింగ్ ప్లాన్లో చూపించి భవన నిర్మాణాలు చేపడుతున్నారు. కాని భవన నిర్మాణం అనంతరం గ్రౌండ్ ఫ్లోర్ని వ్యాపార సముదాయాలుగా మార్చేసుకుంటూ, అధికారులకు చేయి తడిపి యద్ధేచ్ఛగా వ్యాపార కార్యక్రమాలు చేస్తున్నారు. ఇవేమి పట్టనట్లు టౌన్ ప్లానింగ్ అధికారులు చోద్యం చూస్తూ లక్షలాధి రూపాయలు అక్రమార్జన చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పార్కింగ్ రోడ్లు స్థలాలను, కమర్షియల్ కాంప్లెక్సులుగా మార్చేస్తూ ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారు. రెసిడెన్షియల్ బిల్డింగ్గా అప్రూవల్ పొంది కమర్షియల్ కాంప్లెక్సుగా కట్టడాలు చేస్తున్నారు. ఆ బిల్డింగ్ సంబంధిత పార్కింగ్ ప్లేస్, బిల్డింగ్ ఆఫ్ సెట్సు (చుట్టూ వదలవలసిన ఖాళీ స్థలం) కూడా వదలకుండా భవన నిర్మాణాల యజమానులు ఇష్టానుసారం చేపడుతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారు. ప్రస్తుతం టౌన్ ప్లానింగ్ రూల్స్ ప్రకారం ప్లాన్ అప్రూవల్ పొంది, సదరు ప్లాన్ ప్రకారం భవన నిర్మాణం గావించి (ఆక్యుపెన్సీ సర్టిఫికెట్) నిరభ్యంతర ధృవ పత్రం పొంది వ్యాపారం సాగించాలి. కాని దీనికి విరుద్ధంగా ధృవపత్రం పొందకుండానే వ్యాపారులను మభ్యపెట్టి లక్షలాధి రూపాయలు అడ్వాన్సు రూపంలో తీసుకుని ధనార్జన చేస్తున్నా అధికారులు పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. అలా జరగకుండా దీనికి భిన్నంగా భవనాలకు ప్లాన్ అప్రూవల్ తీసుకున్నా, నిరభ్యంతర ధృవపత్రం తీసుకోకుండానే ఆక్యుపెన్సీలోకి వస్తూ రెసిడెన్షియల్గా తీసుకున్న అనుమతులను కమర్షియల్గా మార్చేస్తున్న భవనాలపై అధికారుల పర్యవేక్షణ కరువై క్రింది స్థాయి సిబ్బంది బిల్డింగ్ ఇనస్పెక్టర్లు చక్రం త్రిప్పుతూ సదరు భవనాలపై అనధికార కట్టడములకు నోటీసులు ఇవ్వకుండా లక్షలాధి రూపాయలు అక్రమార్జన చేస్తూ చోద్యం చూస్తున్నారు. స్మార్ట్ సిటీగా రూపుదిద్దుకోబోతున్న కాకినాడ నగరంలో నిబంధనలకు విరుధంగా భవన నిర్మాణాలు చేపడుతున్నారు. గుడా పరిధిలో ఉన్నప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణాలు జరుగుతున్నాయి. ప్లాన్కు విరుద్ధంగా కనస్ట్రక్షన్ చేసిన బిల్డింగ్లకు ఎలక్ట్రికల్ సదుపాయాలు ఎలా ఇస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు.

ఈ విషయంపై సహ కార్యకర్తలు దరఖాస్తు సంధిస్తే ఏం చేయలేమని అధికారులు చేతులెత్తేస్తున్నారని సహ కార్యకర్తలు వాపోతున్నారు. నగరపాలకసంస్థతో పాటు జిల్లాలో రాజమండ్రి, అమలాపురం, రామచంద్రపురం, పెద్దాపురం, పిఠాపురం తదితర ప్రాంతాలలో కూడా యద్దేచ్ఛగా అక్రమ కట్టడాలు జరుగుతున్నాయి. పురపాలకసంఘాలకు ఆదాయ వనరులైన విభాగాల్లో పట్టణ ప్రణాళికా విభాగమే ప్రధానం. లేఅవుట్లు, భవన నిర్మాణాల అనుమతులు, అక్రమ కట్టడాల క్రమబద్ధీకరణ ద్వారా పురపాలికల ఖజానాకు ఆదాయం పెంచుకునే వీలుంది. ఈ విభాగంలో పనిచేస్తున్న కొందరు అధికారుల్లో కొందరి తీరు ఆక్షేపణీయంగా ఉంటోంది. ఎక్కడ పనిచేసినా కీలక నేతలను ప్రసన్నం చేసుకుంటూ అనతికాలంలోనే అక్రమాస్తులు కూడబెడుతున్నారు. పురపాలికలకు రావాల్సిన ఆదాయానికి గండి కొడుతూ సొంత ఆదాయాన్ని పెంచుకుంటున్నారు. పురపాలకసంఘాల పట్టణ ప్రణాళికలతో పోల్చితే కాకినాడ నగరపాలకసంస్థ పట్టణ ప్రణాళికా విభాగంలో పనిచేస్తున్న అధికారుల తీరుపై ఆరోపణలు ఉన్నాయి. పీకల్లోతు అక్రమాల్లో కూరుకుపోయి ఉంది. ఈ విభాగంలో అవినీతి రాజ్యమేలినా ఇప్పటి వరకు ప్రభుత్వ పరంగా చర్యలు కనిపించడం లేదు

**అనుమతులకు.. చేతివాటం**

ప్రభుత్వ తాజా మార్గదర్శకాల ప్రకారం భవన నిర్మాణాలకు ఆన్లైన్లోనే అనుమతులు తీసుకునే వెసులుబాటు కల్పించింది. నగర, పురపాలకసంఘాల్లో మాత్రం ఎలాంటి అనుమతులు లేకుండానే వందలాది భవనాల నిర్మాణాలను చేపట్టారు. ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి. అవకాశం ఉన్నంత వరకు పెంచుతూ నిర్మాణాలను చేపడుతున్నారు. అక్రమ కట్టడాలకు సంబంధించిన పూర్తి సమాచారం పట్టణ ప్రణాళికా విభాగం అధికారులకు తెలిసినా నోటీసులు జారీ చేస్తూ చేతులు దులుపుకొంటున్నారు. నిరంతరం నగరం, పట్టణాల్లో పర్యటిస్తూ, తనిఖీలు చేస్తూ అక్రమ నిర్మాణాలను నిలిపివేయటంతో పాటు శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉండగా కాసుల మత్తులో బాధ్యతను విస్మరిస్తున్నారు. వాస్తవంగా అసిస్టెంట్ సిటీ ప్లానర్ క్రింది స్థాయి పరిధిలో పర్యవేక్షణ లోపమే ప్రధాన కారణమని పలువురు ఆరోపిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగం నిర్లక్ష్యం, రాజకీయ నేతల జోక్యం మాస్టర్ ప్లాన్ మార్గదర్శకాలను ఆ నేతలు, అధికారులు కుమ్మక్కై తుంగలో త్రొక్కుతున్నారు. నగరంలో స్థానిక కరణంగారి జంక్షన్ వద్ద రోడ్డు మార్జిన్ సహితం కబ్జా చేసి, ఇండ్ల ప్లానుకు అనుమతులు తీసుకుని వ్యాపార సముదాయాలుగా మార్చేశారు. సమాచార హక్కులో దరఖాస్తు చేసి ఆ విషయంపై వివరణ ఇవ్వాలని సమాచార హక్కు చట్టం కార్యకర్త కోరగా బిల్డింగ్ కట్టడాలకు, అధికారులు సమాచార హక్కు చట్టం ద్వారా ఇచ్చిన సమాచారంనకు పొంతన లేదని కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు. కాసుల కక్కుర్తిలో అధికారులు అనుమతులు ఇచ్చారా? పచ్చచొక్కాల పైరవీలకు భయపడుతున్నారా? అనే విషయం అధికారులకే తెలియాలి? తాజాగా స్థానిక విద్యుత్నగర్ ప్రాంతంలో నూతనంగా భవన నిర్మాణం చేపడుతున్న ఆ ప్రాంత బిల్డింగ్ ఇనస్పెక్టర్ ఆ వైపు కన్నెత్తి చూడకపోవడం విడ్డూరంగా ఉంది. ఇదేమిటని సమాచార హక్కు చట్టం కార్యకర్త వివరణ కోరగా నగరంలో చాలా బిల్డింగ్లు అనుమతులు లేకుండా కట్టడాలు జరుగుతున్నాయని, మీ ఇష్టం వచ్చినట్లు చేసుకోండి అని ఆ బిల్డింగ్ ఇనస్పెక్టర్ కార్యకర్తను బెదిరించడం జరిగింది.

**చేయి తడిపితేనే పని..**


పట్టణ ప్రణాళికా విభాగంలో చేయితడపందే పని జరగడం లేదన్న విమర్శలున్నాయి. విభాగంలో అందించే పలు సేవలు ఆన్లైన్ విధానంతో పారదర్శకం చేసినా అధికారుల ప్రమేయం లేకుండా పని జరగకపోవడంతో ప్రజలు కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

ప్రధానంగా అక్రమ కట్టడాల విషయంలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నగరంలో అక్రమ కట్టడాలు చేపడుతున్నా అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు.

ప్రభుత్వం ఎంత పారదర్శకంగా సేవలు అందిస్తున్నా.. కిందిస్థాయి ఉద్యోగులు చిత్తశుద్ధితో వ్యవహరిస్తే తప్ప ఆ ఫలాలు ప్రజలకు చేరని దుస్థితి జిల్లాలో దాపురించింది. ఇప్పటికైనా అవినీతికి పాల్పడుతున్న అధికారులపై జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా కొరడా ఝుళిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

---





తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం కోరుకొండ గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులైనటువంటి ఎన్ లక్ష్మి 555 మార్కులు సాధించి స్కూల్లో మొదటి స్థానం సాధించింది అదేవిధంగా కే శ్రీదేవి 552 మార్కులు సాధించి స్కూల్ రెండవ స్థానం సాధించింది. అత్యధిక మార్కులు సాధించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మణికుమార్ మొదటి రెండు స్థానాల్లో నిలుచున్నటువంటి విద్యార్థులను పూలమాలలతో గౌరవించి దుస్సాలువతో సత్కరించారు ఈ సందర్భంగా కోరుకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మణికుమార్ మాట్లాడుతూ కష్టేఫలి, కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదు అనే దృక్పథంతో శ్రద్ధతో చదివి మంచి మార్కులు సాధించినందుకు విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను అభినందించారు.

అదేవిధంగా స్కూల్ కి రెండో స్థానంలో నిలిచినటువంటి కే. శ్రీదేవి తండ్రి ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉంటూ తన పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలి అనే దృక్పథంతో చదివించి స్కూలుకి రెండవ స్థానంలో నిలిచినందుకు ఆయనకు కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

# ఎస్ఎస్‌సి టాపర్లకు కలెక్టర్ అభినందన



అనకాపల్లి, ఏప్రిల్ 24: పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో రికార్డు స్థాయి ఫలితాలను సాధించిన అనకాపల్లి జిల్లాలో అత్యుత్తమ స్థాయిలో 590 కి పైగా మార్కులు సాధించిన జిల్లాలో వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన తొమ్మిది మంది విద్యార్థులను గురువారం కలెక్టర్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ప్రత్యేకంగా అభినందించి మెమొంటోలను బహుకరించరు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 600 మార్కులకు గాను 590 పైగా మార్కులను ప్రభుత్వ పాఠశాలలో చదివిన తొమ్మిది మంది విద్యార్థులు సాధించడం హర్షించ దగ్గ విషయమన్నారు. జిల్లాలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను ఎటువంటి ఇబ్బందులు, సమస్యలు, ఆరోపణలు లేకుండా విజయవంతంగా నిర్వహించడంతో పాటు రాష్ట్ర స్థాయిలో ఐదో స్థానం సాధించుటకు కృషి చేసిన జిల్లా విద్యా శాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడును, ప్రధాన ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు. కలెక్టర్ అభినందించిన విద్యార్థుల వివరాలు

- పరవాడ మండలం పెద ముసిడి వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఆర్సీ వెంకట జయ 595 మార్కులను సాధించి ప్రభుత్వ పాఠశాలల విభాగంలో జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచారు.

- అచ్చుతాపురం ఏ పీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల విద్యార్థిని కోసూరు మౌనిక 593 మార్కులు.

- పరవాడ మండలం పెదముసిడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పల్లా అనుష్క 592 మార్కులు,

- పరవాడ మండలం తానాం ఎం జి పి ఏ పి బి సి రెసిడెన్షియల్ బాలికల పాఠశాల విద్యార్థిని వాసిరెడ్డి వెంకటలక్ష్మి 592 మార్కులు,

ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు, తదితరులు పాల్గొన్నారు

# పారిశ్రామిక భద్రతపై సమీక్ష సమావేశం – ప్రమాదాల నివారణకు కృషి

## జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్





పరవాడ, అనకాపల్లి జిల్లా పారిశ్రామిక ప్రాంతాల్లో, ముఖ్యంగా పరవాడ, అచ్యుతాపురం మరియు రాంబిల్లిలో గల ఫార్మా కంపెనీల్లో జరిగే ప్రమాదాల నివారణకు భద్రతా చర్యలపై ఈరోజు సమీక్ష సమావేశం పరవాడ ఎకోనో హోటల్‌లో నిర్వహించబడింది. అనకాపల్లి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్ నేతృత్వంలో జరిగిన సమావేశానికి జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయ క్రిష్ణన్, ఐ.ఏ.ఎస్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సమావేశానికి పరిశ్రమల ప్రతినిధులు, భద్రతాధికారులు, సంబంధిత శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ , "గత ఘటనల నుండి పాఠాలు నేర్చుకొని భవిష్యత్‌లో ప్రమాదాలు జరుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. కార్మికుల్లో అవగాహన పెంచేందుకు తగిన శిక్షణ ఇవ్వాలి. అత్యవసర పరిస్థితుల్లో సమర్థవంతంగా స్పందించే వ్యవస్థలను అభివృద్ధి చేయాలి" అని సూచించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ, "పరిశ్రమలు జిల్లాకు అభివృద్ధి, యువతకు ఉపాధి కల్పిస్తున్నాయి. భద్రతా ప్రమాణాలను పాటించడం ప్రతి పరిశ్రమ యొక్క బాధ్యత. ప్రమాదాల సమయంలో స్టాండర్డ్ .ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం స్పందించి ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించవచ్చు. సంబంధిత శాఖల మధ్య సమన్వయం ఎంతో కీలకం" అని పేర్కొన్నారు. పరవాడ డిఎస్పీ విష్ణు స్వరూప్ గారు మాట్లాడుతూ, ఇటీవల జరిగిన కొన్ని పారిశ్రామిక ప్రమాదాలను విశ్లేషించి వాటి కారణాలను వివరించి భవిష్యత్తులో జరగకుండా ఉండడానికి తగు చర్యలు సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జె.శివశంకర్ రెడ్డి, బాయిలర్ ఇన్స్పెక్టర్ కె.వీరభద్రరావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈ.ఈ. పి.వి.ముకుందరావు, జిల్లా ఫైర్ ఆఫీసర్ ఆర్.వి.రమణ, డ్రగ్ ఇన్స్పెక్టర్ వి.అభిప్రియ, లేబర్ డిపార్ట్‌మెంట్ ఇంచార్జ్ అధికారి కె.వసంతరావు, పరవాడ సబ్ డివిజన్ డిఎస్పీ వి.విష్ణు స్వరూప్, పరవాడ ఇన్స్పెక్టర్ ఆర్. మల్లికార్జున రావు, అచ్యుతాపురం ఇన్స్పెక్టర్ ఎన్.గణేష్, రాంబిల్లి ఇన్స్పెక్టర్ సి.హెచ్. నరసింహారావు, ఎస్సైలు కృష్ణారావు రామారావు మరియు మహాలక్ష్మి, పారిశ్రామిక భద్రతా అధికారులు, స్థానిక పోలీసులు, మరియు పరిశ్రమల సేఫ్టీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.





పనిలో నీవు చేసే తప్పు ...!
కాకూడదు ఎవరికీ ముప్పు ...!!



# హనుమాన్ శోభయాత్ర కరపత్రాన్ని ఆవిష్కరించిన అనకాపల్లి ఎంపీ



అనకాపల్లి ఎంపీ క్యాంపు కార్యాలయం లో పార్లమెంట్ సభ్యులు సి.ఎం రమేష్ చేతుల మీదుగా హనుమాన్ శోభాయాత్ర కరపత్ర ఆవిష్కరణ చేశారు అనంతరంమరి. పార్లమెంట్ సభ్యులు సి.ఎం రమేష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా హిందు బంధువులు అందరు స్వచ్ఛందంగా 26-4-2025 శనివారం పట్టణంలో జరుగు హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్నాలని పిలుపునీచ్చారు.కార్యక్రమం లో హనుమాన్ శోభాయాత్ర కమిటీ ప్రతినిధులు డిడి నాయుడు,మావూరి జయప్రకాష్ కొండలరావు, ఆడారి కుమారస్వామి, నుదురుపాటి అప్పల నరసింహం (తాతాజీ), శృంగవరపు. శ్రీకాళహస్తి, ఏ సాయి ప్రదీప్ , పూజ్యం నాగబాబు మరియు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గేదెల స్వరూప్ , విశ్వహిందూ పరిషత్ రాష్ట్రీయ స్వయంసేవక్ బజరంగ్దళ్ వినాయక ఉత్సవ నిమజ్జనోత్సవ కమిటీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ మలేరియా దినోత్సవం

- ప్రతీ శుక్రవారం డ్రై డే పాటించాలీ
- మలేరియా వ్యాధి గురించి అవగాహన ర్యాలీ






విజయవాడ పట్టణంలో ప్రపంచ మలేరియా దినోత్సవ సందర్భంగా మధుర నగర్ యు పి ఎస్ సి నందు డాక్టర్ వినీత ఆధ్వర్యంలో మలేరియా డిపార్ట్మెంట్, సూపర్వైజర్స్, ఏఎన్ఎం,ఆశ లు కలిసి ప్రజలకు మలేరియా వ్యాధి గురించి అవగాహన కొరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మలేరియా గురించి ప్రజలకు పాంప్లెట్స్ ఇచ్చి వ్యాధి లక్షణాలు,నియంత్రణ చర్యలు, చికిత్స గురించి వివారించారు.ప్రతీ శుక్రవారం  డ్రై డే పాటించాలని తెలియజేసారు సందర్భంగా మురికి కాలువలలో లార్వాలను అంతం చేయుటకు మందులు చల్లి ప్రజలకు అవగాహనా కల్పించారు

# జూనియర్ అసిస్టెంట్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఆర్టీఐ కమీషనర్ చావలి సునీల్!




పవర్ ఆఫ్ ఆర్టీఐ(మంగళగిరి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషనర్ శ్రీ. చావలి సునీల్ గారి చాంబర్లో కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న వేళాంగిణి యొక్క సోదరి మానసిక పరిస్థితి బాగోలేక పోవడం అలాగే ఇటీవల ఆమె బావ కూడా చనిపోవడం జరిగింది. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.కుటుంబ పోషణ కష్టంగా ఉండటంతో సహ ఉద్యోగి ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషనర్ శ్రీ చావలి సునీల్ కి సమాచారం రావడంతో వెంటనే ఆ కుటుంబానికి పిల్లల చదువుల కోసం 25,000 వేల రూపాయలు నగదును ఆర్థిక సాయం అందించారు.అలాగే భవిష్యత్తులో ఆ పిల్లల చదువుల పై అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంలో ఆయన స్టాఫ్ కూడా ఉన్నారు.

సాయంచేయడం అంటే మనకుతోచినప్పుడు తోచినంత సాయంచేయడం కాదు... ఎదుటివారికి అవసరమైనప్పుడు... అవసరమైనంతా సాయంచేయాలి

# పి4 కార్యక్రమం పేదలకు ఎంతో ఉపయోగం - పప్పు రాజారావు

- **అన్నా క్యాంటీన్లు ద్వారా పేదవాడికి పట్టెడు అన్నము**
- **నిరుద్యోగులకు అవకాశం కల్పించేవిదముగా కూటమి ప్రభుత్వం అడుగులు**



విశాఖపట్నం జిల్లా గాజువాక నియోజకవర్గం 71వ వార్డు కుంచుమాంబ కాలనీ కుంచుమాంబ, వినాయక దుర్గా దేవి ఆలయ ప్రాంగణంలో జరిగిన అన్నసమారాధన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పరిశీలకులు, వీవెర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పప్పు రాజారావు హాజరై అన్నసమారాధన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా పప్పు రాజారావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు బడుగు బలహీనవర్గాల కోసం తినడానికి తిండి, కట్టుకోవడానికి గుడ్డ, ఉండడానికి ఇల్లు అనే ఎజెండాతో ముందుకురావడం జరిగిందని అన్నారు

అదేవిధంగా ఈరోజు రాష్ట్రంలో అన్నా క్యాంటీన్లు ద్వారా పేదవాడికి పట్టెడు అన్నము పెట్టడం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పి4 విధానంతో ప్రతి కుటుంబంలోను ఒక పారిశ్రామిక వెత్తను తయారు చేయాలని తద్వారా నిరుద్యోగ సమస్య పరిష్కారం కావాలని, చదువుకున్న యువతి యువకులు సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ద్వారా నిరుద్యోగులకు అవకాశం కల్పించేవిదముగా కూటమి ప్రభుత్వం అడుగులు వేయడం శుభ పరిణామం అని అన్నారు.ఈ కార్యక్రమములో కోలనీ కమిటీ పెద్దలు బొజ్జా కోటేశ్వరరావు , బాబురావు , తాతారావు , మణికంఠ మరియు ఇతర పెద్దలు వానపల్లి జగ్గారావు , ఋషిబాబు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# రెండవసారి భూ సమీకరణను అడ్డుకుంటాం

జంజనం కోటేశ్వరరావు.

- **ఎకరానికి కోటి రూపాయలు, 1250 గజాలు రైతులకు ఇస్తే ఒప్పుకుంటాం..**
- **నమ్మి భూములు ఇచ్చిన రైతులు నేడు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు**



గుంటూరు, తాడికొండ: పవర్ అఫ్ ఆర్టీఐ : రైతులను మోసం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరో కుట్రపూరితమైన ఆలోచనలతో భూసమీకరణ చట్టాన్ని తీసుకు రాబోతోందని,ఎట్టి పరిస్థితులను ఈ చట్టాన్ని అమలులోకి రానివ్వబోమని ఆంధ్రరాష్ట్ర సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు.రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. 11 సంవత్సరాల క్రితమే 33 వేల ఎకరాలు భూ సమీకరణ పేరిట రాజధాని నిర్మాణం కోసం భూములు అడిగితే రాష్ట్ర ప్రజలు మన రాష్ట్రం కోసమే కదా మన రాజధాని కోసమే కదా అంటూ నమ్మి భూములు ఇచ్చిన రైతులు నేడు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.11 సంవత్సరాల గడిచి పోయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు అభివృద్ధి చేయలేకపోయిందని ఆరోపించారు.మళ్లీ 40 వేల ఎకరాలు భూములు కావాలని భూసమీకరణ పేరుతో ముందుకొస్తున్నారని ఎట్టి పరిస్థితిలో ఈ భూమి ఇచ్చేది లేదని తేల్చి చెప్పారు. అవసరమైతే రైతాంగం కోసం తమ పార్టీ తరపున ఆందోళన కార్యక్రమాలు,నిరసన దీక్షలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.నాడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీఆర్ డెల్టా ప్రాంతానికి చెందిన వారని ఆయన హయంలో రాష్ట్రమంతా సుభిక్షంగా ఉందన్నారు.ప్రస్తుతం పరిపాలిస్తున్న వారు కరువు ప్రాంతమైన రాయలసీమకు చెందినవారని,వారి పరిపాలనలో రాష్ట్రం కూడా కరువు ప్రాంతంగా మారిపోబోతుందని దుయ్యబట్టారు.

అభివృద్ధి పేరిట మాయ మాటలు చెబితే మళ్ళీ మళ్ళీ మోసపోవడానికి రైతులు సిద్ధంగా లేరని ఈ విషయాన్ని గమనంలో తీసుకొని ముందుగా రాజధానిని, రైతుల ప్లాట్లను అభివృద్ధి చేసి చూపించాలని డిమాండ్ చేశారు. అలా కాని పక్షంలో ఒక్కొక్క రైతుకు ఎకరానికి కోటి రూపాయలు చొప్పున ఎక్స్ గ్రేషియోగా ప్రకటించాలని, గతంలో భూసమీ కరణ చట్టంలో పొందుపరిచిన విధంగా 1250 గజాల స్థలం కూడా ఇచ్చి రైతుల వద్ద నుండి భూములు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించారు. రైతుల డిమాండ్ల కోసం ఎంతవరకైనా పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ఈ సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు వెల్లడించారు.

# గుంటూరుకు ఈఎస్ఐ హాస్పిటల్ ను సాధించిన కేంద్ర మంత్రి పెమ్మసాని

- సీఎం చంద్రబాబు గారి సహకారంతో ఉచిత ప్రాతిపదికన భూ కేటాయింపు
- పెమ్మసాని గారి చొరవతో మంజూరైన రూ.100 కోట్లతో, వంద పడకల ఆసుపత్రి



గుంటూరు: పట్టు వదలని విక్రమార్కుడైన పెమ్మసాని చంద్రశేఖర్ గారు గుంటూరు జిల్లాకు మరో రూ. 100 కోట్ల ప్రాజెక్ట్ ను మంజూరు చేయించారు. చేతి దాకా వచ్చిన హాస్పిటల్ ను మరో రాష్ట్రం తన్నుకు పోకుండా అడ్డుపడ్డారు. ఉచిత ప్రాతిపదికన భూ కేటాయింపు జరపాలన్న ప్రతిపాదనను ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకువెళ్లి మరీ మంత్రి వర్గ సమావేశంలో ఆమోదింపచేసుకున్నారు. ఫలితంగా గుంటూరు జిల్లా పరిధిలోని సుమారు లక్షకు పైగా కార్మికులకు ఉపయోగపడేలా వంద పడకలతో ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి త్వరలో పునాదిరాయి పడనుంది.



# పది కోట్ల వ్యయంతో గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల ఈ సర్వీస్ బ్లాక్ - తులసి సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్

- **కేంద్ర మంత్రివర్యులు పెమ్మసాని చంద్రశేఖర్ చొరవతో ప్రభుత్వ వైద్యశాల డెవలప్మెంట్**
- **సామాజిక బాధ్యతతో తులసి సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత తులసి రామచంద్ర ప్రభు**

ప్రభుత్వ సమగ్ర వైద్యశాల గుంటూరు నందు రోగుల సహాయార్థం పలు సేవలను ఒకే భవన సమదాయమందు అందుబాటులో ఉంచుట కొరకు తలపెట్టిన సర్వీస్ బ్లాక్ కు సంబంధించి జనవరి 2025 సంవత్సరంలో ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న సర్వీస్ బ్లాక్ నిర్మాణం కొరకు గౌరవ కేంద్ర మంత్రివర్యులైన పెమ్మసాని చంద్రశేఖర్ గారి చొరవతో హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ గుంటూరు సభ్యులైన ప్రముఖ పారిశ్రామికవేత్త మరియు సేవ మూర్తి అయిన శ్రీ తులసి రామచంద్ర ప్రభు గారు దాదాపు పది కోట్ల వ్యయంతో కూడుకున్న ఈ సర్వీస్ బ్లాక్ నిర్మాణాన్ని పూర్తిచేసి ఉపయోగం లో తెచ్చేందుకు గాను మొత్తం నిర్మాణ వ్యయాన్ని తులసి సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ భరిస్తుందని ఇది ఒక సామాజిక బాధ్యతతో పూర్తి నిబద్ధతతో నిర్వహిస్తుందని ముందుకు రావడం జరిగింది.

దీనికి సంబంధించి జనవరి మాసంలో జీవో నెంబర్ 11 ప్రభుత్వం రిలీజ్ చేయడం జరిగింది.కాగా దీనికి సంబంధించి అన్ని పర్మిషన్లు పూర్తి చేసుకొని ఈరోజు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ డి ఎస్ వి ఎల్ నరసింహం గారు ఎస్ ఎస్ వి రమణ గారు సూపరిన్టెంట్ గవర్నమెంట్ జిల్లా హాస్పిటల్ గుంటూరు మరియు శ్రీ యోగేష్ చంద్ర గారు తులసి గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ ముగ్గురు కూడాను డిఎంఈ వారి కార్యాలయంలో మెమొండమ్ ఆఫ్ అండర్స్టాండింగ్ (MOU) ను అంగీకరించి మార్చుకోవడం జరిగింది.

ఇకమీద సర్వీస్ బ్లాకు సంబంధించిన నిర్మాణ కార్యక్రమాలు మొదలు పెడతామని




ఈ సందర్భంగా తులసి సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అయిన యోగేష్ చంద్ర తెలిపారు. తులసి సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క దాతృత్వ సుభావానికి గాను యోగి చంద్ర గారికి డి.ఎం. ఇ డాక్టర్ డి ఎస్ వి ఎల్ నరసింహం మరియు సూపరిన్టెంట్ డాక్టర్ ఎస్ ఎస్ వి రమణ సన్మానించి వారి యొక్క గౌరవం తెలియజేశారు.

ఈ యొక్క భవనాని 18 నెలల్లోగా పూర్తి చేసి అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు దీనికి కాను పూర్తి సహకారాన్ని ప్రభుత్వ సమగ్ర వైద్యశాల అందచేస్తుందని సూపర్నటెండెంట్ తెలియజేశారు .

ఈ కార్యక్రమంలో హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ ప్రవీణ్ కుమార్ మరియు పెమ్మసాని చంద్రశేఖర్ గారి టీం నుండి వివేక్ పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలను పాటించండి - ప్రాణాలను కాపాడండి

పోలీసులు ప్రజా జీవితం మరియు ఆస్తి భద్రతకు అనుగుణంగా మారుతున్న అవసరాలకు అనుగుణంగా ఒక క్రియాత్మక అవసరం రోడ్డు భద్రత, ఇందులో ట్రాఫిక్ ప్లానింగ్ మరియు హైవే పెట్రోలింగ్ ఉన్నాయి. 2010 లో దేశంలో రోడ్డు ప్రమాదాలలో సుమారు 1,20,000 మంది మరణించారు. రోడ్డు ప్రమాదాల కారణంగా దేశం జిడిపిలో 3% నష్టపోతుందని అంచనా. 2010 సంవత్సరంలో "హత్య" అనే శీర్షిక కింద 2305 విలువైన ప్రాణాలు కోల్పోగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే 15,696 విలువైన ప్రాణాలు రోడ్డు ప్రమాదాలలోనే కోల్పోయాయి. ఈ సంఖ్య ప్రతి సంవత్సరం 10% చొప్పున పెరుగుతోంది. అటువంటి అవసరాన్ని గుర్తిస్తూ, మహారాష్ట్ర, హర్యానా, తమిళనాడు వంటి రాష్ట్రాలు ఇప్పటికే హైవే పోలీసులను ఏర్పాటు చేశాయి. వాస్తవానికి, మహారాష్ట్ర హైవే పోలీసులను 1993లోనే ఏర్పాటు చేశారు. దీనికి అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ నేతృత్వం వహిస్తారు, వీరికి పోలీస్ డిప్యూటీ ఎస్పీలు, పోలీస్ ఇన్‌స్పెక్టర్, సబ్-ఇన్‌స్పెక్టర్లు మరియు ఇతర ర్యాంకుల ర్యాంక్ ఉన్న 2000 మంది పోలీసు అధికారులు సహాయం చేస్తారు. ఇది 60 ట్రాఫిక్ ఎయిడెడ్ పోస్టులు (TAPలు)లో 3 SIలు మరియు 36 HCలు/PCలతో అంబులెన్స్‌లు, క్రేన్లు (20T) మోహరించబడ్డాయి. TAPలు మరియు మొబైల్ కోర్టులు అమలు పనిని చేస్తాయి కానీ TAPలకు దర్యాప్తు అధికారాలు లేవు. ఇది రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌తో ఇంజనీరింగ్ వింగ్‌ను కలిగి ఉంది. ఆంధ్రప్రదేశ్ పోలీస్ మాన్యువల్ (2002) కూడా ఈ అవసరాన్ని గుర్తించి, రోడ్డు భద్రతా చర్యలకు సంబంధించిన వివిధ సంస్థల విధులను పర్యవేక్షించడం మరియు సమన్వయం చేయడం లక్ష్యంగా ట్రాఫిక్, ప్రణాళిక మరియు హైవే పెట్రోలింగ్ కోసం ఒక సంస్థను సూచించింది.

**ప్రజలకు భద్రతా చిట్కాలు**

- డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మీ మొబైల్ ఫోన్ ఉపయోగించవద్దు
- వెనుక బెల్ట్ కట్టుకోండి
- మద్యం సేవించి వాహనం నడపవద్దు
- ఎల్లప్పుడూ వేగ పరిమితులను పాటించండి
- అలసిపోతే డ్రైవ్ చేయవద్దు.
- ఇతర రహదారి వినియోగదారులను ఎల్లప్పుడూ గమనించండి మరియు అంచనా వేయండి.
- మీ దూరాలను పాటించండి
- ఎల్లప్పుడూ హెల్మెట్లు మరియు సీట్ బెల్టులు ధరించండి

**పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ అవసరం ఎందుకంటే**

- వారు జిజ్ఞాస, ధైర్యం మరియు ఆకస్మికంగా ఉంటారు, దీనివల్ల వారు ప్రమాదాలకు గురవుతారు.
- పిల్లలు సంభవించే రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ భాగం వారి ఇళ్లకు దగ్గరగానే జరుగుతాయి.
- పిల్లలు ఉన్నత పాఠశాల ప్రారంభించినప్పుడు ప్రమాదం పెరుగుతుంది
- శబ్దం ఏ దిశ నుండి వస్తుందో నిర్ధారించలేము.
- వారికి ఏమి గమనించాలో, ఏమి వినాలో తెలియదు.
- వారు స్వాతంత్ర్యాన్ని ఆస్వాదించాలనుకుంటున్నారు.
- అవి వేగంగా మరియు అనూహ్యంగా ఉంటాయి.
- వాళ్ళు సులభంగా పరధ్యానంలో పడతారు.

ఈ సమాచారం ప్రజా హితం కొరకు తెలియజేయడమైనది మరింత సమాచారం కోసం https://citizen.appolice.gov.in/jsp/roadSafety.jsp వెబ్సైటు లోకి వెళ్లి తెలుసుకోండి

# అరేబియా సముద్రంలో అలజడి.. భారత్ విజయవంతంగా సీస్కిమ్మింగ్ పరీక్ష..!

- పాక్ క్షిపణి పరీక్షలకు సిద్ధమైన వేళే..
- భారత్ గైడెడ్ మిసైల్ డెస్ట్రాయర్ ఐఎన్ఎస్ సూరత్ తొలిసారి గగనతలంలో .........



భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరిన వేళ కీలక పరిణామాలు చోటు చేసుకొంటున్నాయి. నౌకదళం పూర్తిగా అప్రమత్తతతో ఉంది.తాజాగా గైడెడ్ మిసైల్ డెస్ట్రాయర్ ఐఎన్ఎస్ సూరత్ తొలిసారి గగనతలంలో వస్తున్న లక్ష్యాన్ని అత్యంత కచ్చితత్వంతో ఛేదించింది. ఈ మేరకు నౌకాదళం వీడియోను విడుదల చేసింది. సీ స్కిమ్మింగ్ టార్గెట్‌ను కచ్చితమైన సమన్వయంతో విజయవంతంగా ఛేదించినట్లు వెల్లడించింది. సముద్ర మార్గంలో రాడార్లను తప్పించుకోవడానికి నీటిపై అతి తక్కువ ఎత్తులో వచ్చే డ్రోన్లు, క్షిపణులు వంటి వాటిని సీస్కిమ్మింగ్ టార్గెట్‌లుగా పేర్కొంటారు. ఐఎన్ఎస్ సూరత్, వివిధ రకాల మిలటరీ ప్లాట్‌ఫామ్‌లతో కలిసి లక్ష్యాన్ని ట్రాక్ చేస్తూ ధ్వంసం చేసింది. ఇక టార్గెట్‌పైకి మీడియం రేంజ్ సర్ఫేస్ టు ఎయిర్ మిసైల్ (ఎంఆర్-ఎస్ఏఎం) ను వినియోగించారు.

సైలెంట్‌గా నరాలు తెంచినట్లే: భవిష్యత్తులో పాక్‌కు భరించలేని బాధ..!పాక్ క్షిపణి పరీక్షలకు సిద్ధమైన వేళే..

పహల్గాం ఉగ్రదాడితో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో తాము ఉపరితలంపై నుంచి ఉపరితలంపైకి ప్రయోగించే క్షిపణి పరీక్షలు నిర్వహిస్తామంటూ పాక్ మిలటరీ నోటమ్ (నోటీస్‌టు ఎయిర్‌మన్) విడుదల చేసింది. అదే సమయంలో ఐఎన్ఎస్ సూరత్ సరికొత్త మైలురాయిని చేరే సీస్కిమ్మింగ్ పరీక్షను నిర్వహించడం గమనార్హం. వాస్తవానికి సర్ఫేస్ టు సర్ఫేస్ క్షిపణులపై ఎంఆర్-ఎస్ఏఎంలు ప్రభావవంతంగా పనిచేస్తాయి.

RNI No : APTEL/2016/66417
సమాచార విప్లవానికి నాంది... ప్రజల పక్షపాతి
పవర్ ఆఫ్ ఆర్‌టీఐ
తెలుగు మాస పత్రిక సమాచార హక్కు చట్టం 2005
RTI is Every Citizen Right

# సమాచార హక్కు చట్టం- 2005

పౌర సమాచార అధికారి
కార్యాలయం పేరు:
చిరునామా :

స్థలం:
తేదీ:

ఆర్యా,

పౌర సమాచార అధికారి గారికి **<u>సమాచారం కోసం విన్నపం</u>**

సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 6(1) అనుసరించి క్రింది సమాచారాన్ని సెక్షన్ 4(4) ప్రకారం తెలుగు భాషలో ప్రతి పేజీని సెక్షన్ 2(J)(II) ప్రకారం ధ్రువీకరించి ఇవ్వగలరు

1. ------------------------------------------------------------
2. ------------------------------------------------------------
3. ------------------------------------------------------------
4. ------------------------------------------------------------

**దరఖాస్తుదరుడు చిరునామా**

సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం, దరఖాస్తు రుసుము రూ____ లు నగదు/డిమాండ్ డ్రాఫ్ట్/బ్యాంకర్స్ చెక్/ చలానా/కోర్టుఫీజు స్టాంపులు/ఇండియన్ పోస్టల్ ఆర్డర్ చెల్లించడమైనది / జతపరచటమైనది. రశీదు ఇవ్వగలరు.

______________________________
______________________________
______________________________

కృతజ్ఞతలతో
భవదీయ

**దరఖాస్తుదరుడు చిరునామా**

______________________________
______________________________
______________________________
______________________________
______________________________

దరఖాస్తుదారు సంతకం
పేరు :______________

RNI No : APTEL/2016/66417
సమాచార విప్లవానికి నాంది... ప్రజల పక్షపాతి
పవర్ ఆఫ్ ఆర్‌టీఐ
తెలుగు మాస పత్రిక
సమాచార హక్కు చట్టం 2005
RTI is Every Citizen Right

# సమాచార హక్కు చట్టం- 2005

**మొదటి అప్పిలేట్ అధికారి గారికి,** స్థలం:
**కార్యాలయం పేరు:** తేదీ:
**చిరునామా :**

ఆర్యా,

విషయం: సమాచార హక్కు చట్టం- 2005 సెక్షన్ 19(1) ప్రకారం చేసుకుంటున్న మొదటి అప్పీలు విన్నపం.

క్రింద పేర్కొన్న దరఖాస్తుదారుడినైన నేను సెక్షన్ 6, సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సమాచారం కోరుతూ మీ శాఖ/విభాగం/ఆఫీసు ప్రజా సమాచార అధికారి వద్ద దరఖాస్తు చేసుకున్నాను. ప్రజా సమాచార అధికర్ వద్ద నేను సమాచారం కోసం చేసిన దరఖాస్తును దాఖలు చేసి ముప్పది దినములు పైగా గడిచినప్పటికీ నేను అభ్యర్థించిన సమాచారాన్ని ఇవ్వలేడు. ప్రజా సమాచార అధికారి నా దరఖాస్తుపై ఏ విధంగానూ స్పందించలేదు. (లేదా నా దరఖాస్తును ప్రజా సమాచార అధికారి అహేతుకమైన కారణాల చేత తిరస్కరించారు.)

కావున నా అప్పీలు స్వీకరించి నేను కోరిన సమాచారాన్ని త్వరితంగా ఇవ్వడానికి ప్రజా సమాచార అధికారికి తగిన ఉత్తర్వులను జారీ చేయవలసిందిగా కోరుచున్నాను అభ్యర్థించిన సమాచారాన్ని ఇవ్వడంలో నిర్లక్ష్యంగా జాప్యం చేసిన ప్రజా సమాచార అధికారిపై శాఖాపరమైన చర్యలను కూడా కోరుచున్నాను. ఈ అప్పీలు ప్రతితోపాటు నేను ప్రజా సమాచార అధికారి వద్ద దాఖలు చేసుకున్న దరఖాస్తు కాపీని పోస్టల్ రశీడు నకళ్ళను స్వీయ ధృవీకరణతో జతచేయడమైనది

ధన్యవాదాలు

కృతజ్ఞతలతో
భవదీయ

**దరఖాస్తుదరుడు చిరునామా**
________________________
________________________
________________________
________________________
________________________

దరఖాస్తుదారు సంతకం
పేరు : ______________

RNI No : APTEL/2016/66417
సమాచార విప్లవానికి నాంది... ప్రజల పక్షపాతి
పవర్ ఆఫ్ ఆర్‌టీఐ
తెలుగు మాస పత్రిక · సమాచార హక్కు చట్టం 2005
RTI is Every Citizen Right

# సమాచార హక్కు చట్టం- 2005

కేంద్ర / రాష్ట్ర సమాచర కమిషన్ వారి దివ్యసముఖమునకు. స్థలం:
-------------------------------- తేదీ:
--------------------------------
--------------------------------
--------------------------------

ఆర్యా,

విషయం: సమాచార హక్కు చట్టం- 2005 సెక్షన్ 19(3) ప్రకారం చేసుకుంటున్న మొదటి అప్పీలు విన్నపం.

నేను సమాచారం కోసం ప్రజా సమాచార అధికారికి సెక్షన్ 6, సమాచార హక్కు చట్టం క్రింద ది న దరఖాస్తు చేసుకున్నాను. నా దరఖాస్తుపై సమాచార అధికారి ముప్పది దినములు గడిచినప్పటికీ ఏ విధంగానూ స్పందించలేడు. (లేదా నా దరఖాస్తును ప్రజా సమాచర అధికారి అహేతుక కారణాల చేత తిరస్కరించాడు) ఈ విషయంపై నేను మొదటి అప్పిలేట్ అధికారికి ....... న అప్పీలు విన్నపం చేసుకున్నాను మొదటి అప్పిలేట్ అధికారి కూడా నేను అభ్యర్థించిన సమాచారాన్ని నాకు అందించడంలో ఏ మాత్రం స్పందించలేడు. (లేదా మొదటి అప్పిలేత్ అధికారి కూడా ప్రజా సమాచార అధికారి సమాచారాన్ని తిరస్కరించడానికి చెప్పిన అహేతుక కారణాలను సమర్థిస్తూ నా అప్పీలును కొట్టివేశారు) అందువలన నేను గౌరవనీయులైన కేంద్ర / రాష్ట్ర కమీషన్ వారైన తమరికి రెండవ అప్పీలు చేసుకుంటున్నాను.

కావున నాయండు దయవుంచి నా అప్పీలు విన్నపంపై సత్వర విచారణ జరిపి నేను అభ్యర్తించిన సమాచారాన్ని నాకు జాప్యం లేకుండా ఇప్పించవలసిందిగా కోరుచున్నాను. సమాచారాన్ని చట్ట ప్రకారం అందినడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రజా సమాచార అధికారి మరియు మొదటి అప్పిలేట్ అధికారిపై శాఖాపరమైన చర్యలను తీసుకోమని ఆదేశాలను జారీ చేయడంతో పాటు, పెనాల్టీని కూడా విధించమని కోరుచున్నాను. ఈ అప్పీలు అంశానికి సంబంధించిన పూర్తి ఉత్తర ప్రత్యుత్తరాల నకళ్ళను, పోస్టల్ అక్నాలెడ్మెంటు స్వీయ ధృవీకరణతో నా అప్పీలు ప్రతికి జతచేయడమైనది.

ధన్యవాదాలు

కృతజ్ఞతలతో
భవదీయ

**దరఖాస్తుదరుడు చిరునామా**

______________________________
______________________________
______________________________
______________________________
______________________________

దరఖాస్తుదారు సంతకం
పేరు : ______________

RNI No : APTEL/2016/66417
సమాచార విప్లవానికి నాంది... ప్రజల పక్షపాతి
పవర్ ఆఫ్ ఆర్టీఐ
తెలుగు మాస పత్రిక సమాచార హక్కు చట్టం 2005
RTI is Every Citizen Right

# సమాచార హక్కు చట్టం- 2005

ప్రజా సమాచార అధికారికి,
--------------------------------
--------------------------------
--------------------------------
--------------------------------

స్థలం:
తేదీ:

ఆర్యా,

నేను ది______న. మీ కార్యాలయంలో ఒక విషయమై సమాచారం కొరకు సమాచార హక్కు చట్టం 2005, సెక్షన్ 6(1) ప్రకారం దరఖాస్తు చేసుకున్నాను. దాదాపు రాజులు గడిచినప్పటికీ నేను కోరిన సమాచారాన్ని నాకు లభ్యం చేయలేడు. అంతేగాక నా దరఖాస్తుకు ఇప్పటివరకూ ఎటువంటి స్పందనా నాకు రాలేడు కనుక ఈ విషయంలో ఈ దిగువ ప్రస్తావించబడిన సమాచారాన్ని ఇవ్వగలరు.

1. నా దరఖాస్తుకు సంబంధించి మీరు చేపట్టిన రోజువారీ చర్యలు.
2. నా దరఖాస్తు మీ కార్యాలయంలో అందిన నాటినుంచి నేటివరకు ఏ అధికారివద్ద నా దరఖాస్తును పరిశీలన నిమిత్తం సమర్పించబడిన మరియు ఏయే అధికారులవద్ద ఎన్ని రోజులు దరఖాస్తు వున్న వివరాలను తెలియజేయండి.
3. ప్రస్తుతం నా దరఖాస్తు ఏ అధికారివద్ద పెండింగులో వుంది మరియు ఎన్ని రోజులనుండి ఆ విధంగా వున్నడో తెలియజేయగలరు.
4. మీ కార్యాలయం పౌరసేవా పత్రంలో నిర్దేశించిన ప్రకారం నా అభ్యర్ధనను ఎన్ని గరిష్ట దినాలలో పరిష్కరించగలలో తెలుపగలరు. ఆ విధంగా పరిష్కరించబడనప్పుడు నాకుగల పరిహార హక్కును తెలియజేయగలడు. నా అభ్యర్ధనను పరిష్కరించకుండా కాలయాపన చేసిన అధికారి పేరు ఇతర వివరాలను తెలియజేయండి.
5. నా అభ్యర్ధనను పరిష్కరించకుండా కాలయాపన చేసిన సంబంధిత అధికారిపై అమలులో వున్న నియమ నిబంధనల ప్రకారం చేపట్టవలసిన క్రమశిక్షణా చర్యలను గూర్చి తెలియజేయగలరు.

ధన్యవాదాలు,

కృతజ్ఞతలతో
భవదీయ

దరఖాస్తుదారు సంతకం
పేరు : ______________

**దరఖాస్తుదరుడు చిరునామా**
______________________________
______________________________
______________________________
______________________________
______________________________

RNI No : APTEL/2016/66417
సమాచార విప్లవానికి నాంది... ప్రజల పక్షపాతి
పవర్ ఆఫ్ ఆర్‌టీఐ
తెలుగు మాస పత్రిక
సమాచార హక్కు చట్టం 2005
RTI is Every Citizen Right

# సమాచార హక్కు చట్టం- 2005

**పౌర సమాచార అధికారి**
**కార్యాలయం పేరు:**
**చిరునామా :**

స్థలం:
తేదీ:

ఆర్యా,

పౌర సమాచార అధికారి గారికి **రికార్డుల తనిఖీ / పరిశీలన కొరకు దరఖాస్తు**

**సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 2(J)(I) ప్రకారం**
క్రింది పేర్కొనబడిన అంశములకు / సమాచారానికి సంబంధించిన పూర్తి రికార్డులు, ఫైళ్ళు, జీవోలు, నోట్ ఫైల్స్, మెమోలు, సర్క్యులర్లు మరియు స.హ.చట్టం 2005, సెక్షన్ 2(ఎఫ్)లో ఉన్న సమాచారాన్ని పరిశీలన / తనిఖీ చేయనున్నాను. అందుకు అనుమతిస్తూ, తేది, సమయం, స్థలం కేటాయించగలరు. పరిశీలన / తనిఖీ చేయు అంశములు:

- ------------------------------------------------------------------------------------------------------------
- ------------------------------------------------------------------------------------------------------------
- ------------------------------------------------------------------------------------------------------------
- ------------------------------------------------------------------------------------------------------------

పరిశీలన/తనిఖీ అనంతరం అవసరమైన సమాచారం (ప్రింట్/ఎలక్ట్రానిక్ రూపంలో)/కాపీలను ధృవీకరించి అందించగలరు. సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం, దరఖాస్తు రుసుము రూ____ లు నగదు/డిమాండ్ డ్రాఫ్ట్/ బ్యాంకర్స్ చెక్/చలానా/కోర్టుఫీజు స్టాంపులు/ఇండియన్ పోస్టల్ ఆర్డర్ చెల్లించడమైనది / జతపరచటమైనది. రశీదు ఇవ్వగలరు.

కృతజ్ఞతలతో
భవదీయ

**దరఖాస్తుదరుడు చిరునామా**

______________________________
______________________________
______________________________
______________________________
______________________________

దరఖాస్తుదారు సంతకం
పేరు : ______________

# పిల్లల ప్రపంచం

## వేమన పద్యాలు

**చిత్త శుద్ధి కలిగి చేసిన పుణ్యంబు**
**కొంచమైన నదియు గొదవుగాదు**
**విత్తనంబు మఱ్ఱి వృక్షంబునకు నెంత**
**విశ్వదాభిరామ! వినురవేమ!**

భావం: మంచి మనసుతొ చేసిన చిన్న పనియైన మంచి ఫలితాన్నిస్తుంది. పెద్ద మర్రిచెట్టుకి కూడ విత్తనము చిన్నదేకదా!

-----------------------------------------------------

**ఆత్మశుద్ధి లేని యాచారమది యేల**
**భాండశుద్ధి లేని పాకమేల?**
**చిత్తశుద్ధిలేని శివపూజలేలరా?**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

భావం: మనసు నిర్మలముగా లేనట్లయితే ఆచారములు పాఠించతంవల్ల ప్రయోజనం లేదు. పాత్రలు శుభ్రముగాలేని వంట, మనసు స్థిరముగా లేని శివ పూజ వ్యర్థములే అవుతాయి. ఏమీ ప్రయోజనముండదు.

-----------------------------------------------------

**గంగిగోవుపాలు గరిటెడైనను చాలు**
**కడివెడైన నేమి ఖరము పాలు**
**భక్తిగలుగు కూడు పట్టెడైనను చాలు**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

భావం: కడివెడు గాడిదపాలకంటె గరిటెడు ఆవుపాలు మేలును కలిగించును. భక్తితో పెట్టిన కూడు పట్టెడు అయినప్పటికి తృప్తిని కలిగిస్తుంది.

## సుమతీ శతకం

**కొఱగాని కొడుకుపుట్టిన**
**కొఱగామియె కాదు తండ్రి గుణములు చెరచున్**
**చెఱకు తుద వెన్ను పుట్టిన**
**చెఱకున తీపెల్ల చెరచు సిద్ధము సుమతీ!**

భావం: ప్రయోజకుడు కాని కొడుకు పుడితే, అతడు ప్రయోజకుడు కాకపోవటమే కాకుండా, తండ్రిలో ఉన్న సుగుణాలకు చెడ్డపేరు తీసుకువస్తాడు. చెరకుగడ చివర కంకి మొలిస్తే, మొలిచిన చోట తీపి ఉండదు. అక్కడ లేకపోవటమే కాక, గడలో ఉన్న తీపినంతటినీ కూడా ఈకంకి చెడగొడుతుంది. ఇది ప్రపంచమంతటా ఉన్న సత్యం.

-----------------------------------------------------

**నడువకుమీ తెరువొక్కట**
**కుడువకుమీ శత్రునింట కూరిమి తోడన్**
**ముడువకుమీ పరధనముల**
**నుడువకుమీ యొరుల మనసు నొవ్వగ సుమతీ!**

భావం: మంచిబుద్ధిగలవాడా! ఎవరో ఒకరు పక్కన తోడు లేకుండా ఒంటరిగా ఎక్కడికీ వెళ్లవద్దు. శత్రువు ఇంటికి వెళ్లినప్పుడు, తినడానికి ఏవైనా పదార్థాలను స్నేహంగా పెట్టినప్పటికీ ఏమీ తినవద్దు. ఇతరులకు సంబంధించిన ఏ వస్తువునూ తీసుకోవద్దు. ఇతరుల మనసుబాధపడేలాగ మాట్లాడవద్దు. పూర్వం ఒకప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లాలంటే అడవులు దాటి వెళ్లవలసి వచ్చేది. అలాగే శుభ్రంచేసిన దారులు కూడా తక్కువగా ఉండేవి. అందువల్ల పాములు, క్రూరమృగాలు, దోపిడీదొంగలు - వీరి బాధ ఎక్కువగా ఉండేది. ప్రజలందరూ గుంపులుగా ప్రయాణాలు చేసేవారు. ఒంటరిప్రయాణం మంచిది కాదు.

# పిల్లల ప్రపంచం





కాశ్మీర్ ఉగ్ర దాడి మృతులకు కొవ్వొత్తులు వెలిగించి,
తెలుపు వర్ణ బుడగలను గాలిలో ఎగురవేసి
నివాళులు అర్పించిన -హ్యాపీ కిడ్స్ ప్లే స్కూల్ చిన్నారులు



కె. హాసిని, ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం
IIIT శ్రీకాకుళం, పెన్సిల్ తో వేసిన చిత్రం

## చెప్పుకోండి చూద్దాం




ఈ పజిల్ యొక్క సమాధానం మీరు తప్పకుండా ప్రయత్నం చేయండి ఎలా వచ్చింది అనేది మా బ్లాక్ స్పాట్లో చెక్ చేసుకోండి
https://powerofrti2016.blogspot.com/

### వేద గణిత ట్రిక్స్ ఏమిటి?

**ఉపాయం 1: వేద గణిత గుణకార ఉపాయాలు**

ఏదైనా సంఖ్యను 5 తో గుణించడం, ఉదాహరణకు: 6284 x 5=? దశ 1: 6284 సంఖ్యను 2 ద్వారా భాగించండి. దశ 2: ఇక్కడ ఉపాయం ఏమిటంటే , పైన ఉన్న ఫలితం పూర్ణ సంఖ్య అయితే సంఖ్య చివర 0 మరియు అది కాకపోతే చివర 5 ను జోడించి, మీకు ఉన్న ఏదైనా శేషాన్ని విస్మరించడం .

**ఉపాయం 2: వేద గణితంలో 46 * 99 అంటే ఏమిటి?**

ఉదాహరణలతో అంశాలను అర్థం చేసుకుందాం:- 1-9, 99, 999 తో గుణకారం,.... 46 అనేది 2 అంకెల సంఖ్య మరియు 99 లో రెండు 9లు కూడా ఉన్నాయి. కాబట్టి, సమాధానం 4554 .

# ఎలుగుబంటి మరియు బెర్రీలు - కథ

- బంటీ – భారీ పండును తినాలని ఆశించే ఎలుగుబంటి.
- చిక్కూ – చిన్న విషయాల్లో ఆనందించే, తెలివైన చిన్న ఉడుత

ఒకరోజు ఉదయం బంటీ ఉత్సాహంతో మేల్కొన్నాడు. "ఈ రోజు నేను పెద్ద పండును వెతకాలి!" అని తన మనసులో అనుకున్నాడు. అప్పుడు, అతను అడవిలో లోతుగా నడుస్తూ, గాలిలో పరిమళాలను పీల్చుకుంటూ, ఆ విశేషమైన పండును కనిపెట్టేందుకు ప్రయత్నించాడు. అతను అడవిలో నడుస్తూ ఉండగా, ఒక పొదపై ఎర్రగా మెరుస్తున్న బెర్రీలు కనిపించాయి. అవి ఎంతో సువాసనగా ఉన్నాయి, కానీ బంటీ వాటిని పట్టించుకోలేదు. "ఇవి చాలా చిన్నవి. నాకు కావాల్సింది అతి పెద్ద పండు!" అని అనుకొని ముందుకు సాగిపోయాడు.

కొద్దిసేపటి తర్వాత, చిక్కూ కుందేలు ఒక చెట్టు దగ్గర చిన్న బెర్రీలు తింటూ కనిపించింది. "శుభోదయం బంటీ!" అని చిక్కూ సంతోషంగా పలికింది. "ఇవి చాలా తియ్యగా ఉన్నాయి. నువ్వు కూడా తింటావా?", అని చిక్కూ అడిగింది. "వద్దు చిక్కూ," అని బంటీ తలూపింది. "నేను చిన్న పండ్లను తినను. నేను పెద్ద పండు కోసం వెతుకుతున్నాను!" అని చెప్పింది బంటి. చిక్కూ నవ్వింది. "నిజమా! కానీ నువ్వు ఎప్పుడైనా ఆ భారీ పండును చూశావా?", అని అడిగింది."లేదు, కానీ అది అతి పెద్దదని, అతి రుచికరమని విన్నాను!" అని చెప్పింది.

చిక్కూ నవ్వి, "అవునా? మరి నువ్వు ఆకలిగా లేవా? అని అడిగింది. బంటీ పొట్ట శబ్దం చేసింది. అతనికి చాలా ఆకలిగా ఉంది, కానీ అతనికి పెద్ద పండు కావాలని ఉండటంతో, "నేను వేచి ఉంటాను," అని తన నిర్ణయాన్ని మార్చుకోకుండా చెప్పాడు. అంతా వెతికినా, ఎక్కడా పెద్ద పండు కనబడలేదు. గంటల తరబడి తిరిగింది, కొండలు ఎక్కింది, నదులు దాటింది, పెద్ద చెట్ల కింద చూసింది. అయినా, అది ఎక్కడా కనిపించలేదు.

బంటీ అలసిపోయింది మరియు తన కడుపు ఆకలతో మండిపోతుంది. అప్పుడు మరోసారి ఒక చిన్న బెర్రీల చెట్టు కనిపించింది. బంటీకి నడవలేకపోయేంత అలసటగా అనిపించింది. "ఈ ఒక్కసారి మాత్రమే ఈ బెర్రీలు తినాలి," అని అనుకుంది. ఒక చిన్న బెర్రీను తెంపుకుని నోట్లో వేసుకుంది.


"ఆహా! ఇది చాలా తియ్యగా ఉంది!" అని బంటీ ఆశ్చర్యపోయాడు. అతను మరోటి తిన్నాడు. ఇంకోటి తిన్నాడు. చివరికి కడుపు నిండిపోయింది. అతనికి సంతృప్తిగా మరియు ఆనందంగా అనిపించింది.

అప్పటికి చిక్కూ అక్కడికి చేరుకుంది. "బంటీ! పెద్ద పండు దొరికిందా?" అని ఆమె అడిగింది.

బంటీ నవ్వాడు. "పెద్ద పండు దొరకలేదు, కానీ నాకు అద్భుతమైనది దొరికింది! ఈ చిన్న బెర్రీలు చాలా రుచిగా ఉన్నాయి. నేను పెద్ద పండును వెతకడంలో, చుట్టూ ఉన్న చిన్న చిన్న తియ్యని బెర్రీలను ఆస్వాదించడం మర్చిపోయాను," అని అతను చెప్పాడు. చిక్కూ చిరునవ్వుతో తల ఊపింది. "బంటీ, నిజమైన ఆనందం పెద్ద విషయాల్లో కాదు, రోజువారీ జీవితంలో మనకు దొరికే చిన్న చిన్న సంతోషాల్లోనే దాగి ఉంటుంది!", అని చెప్పింది. "అవును, ఇకపై నేను చిన్న ఆనందాలను కూడా పట్టించుకుంటాను!", అని బంటీ చెప్పాడు. బంటీ చిరునవ్వుతో చిక్కూకు ధన్యవాదాలు చెప్పాడు. ఆ రోజు నుంచి, అతను చిన్న చిన్న బెర్రీలను నిర్లక్ష్యం చేయలేదు.

**ఎలుగుబంటి మరియు బెర్రీలు - కథ యొక్క నీతి**

నిజమైన ఆనందం పెద్ద విషయాల్లో కాకుండా, మన చుట్టూ ఉన్న చిన్న చిన్న సంతోషాల్లో ఉంటుంది. చిన్న విషయాలను గమనించి ఆనందిస్తే, జీవితం మరింత అందంగా ఉంటుంది.



## పహల్గాం ఉగ్రదాడి లో చనిపోయిన విశాఖ వాసి చంద్రమౌళి గారి పాడే మోసిన అనకాపల్లి ఎం.పీ డాక్టర్ సి.ఎం రమేష్








అనకాపల్లి: పహల్గామ్ ఉగ్రమూకల దాడిలో ప్రాణాలు కోల్పోయిన విశాఖపట్నం కు చెందిన చంద్రమౌళి పార్థివ దేహానికి ప్రభుత్వం తరపున అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు కాన్వెంట్ జంక్షన్ హిందూ స్మశాన వాటికలో నిర్వహించారు. తండ్రిని కడసారి చూసి కుమార్తె కన్నీరు మున్నీరుగా విలపించడం అక్కడున్న ప్రతి ఒక్కరినీ కదిలించింది.స్నేహితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అంత్యక్రియల్లో భాగంగా రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ మరియు శాసనసభ్యులు ప్రజా ప్రతినిధులు తో కలసి రైల్వే స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ చంద్ర మౌళి పార్థివ దేహానికి . నివాళులు తెలిపి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొని రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ గారితో కలసి పాడె మోసి ఘననివాళులు అర్పించారు. చంద్ర మౌళి అంతిమయాత్రలో విశాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, హోం మంత్రి వంగలపూడి అనిత, వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్, అధికారులు పాల్గొన్నారు. చంద్రమౌళి పార్థివ దేహానికి మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వైసీపీ నేతలు నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.


## 2029 నాటికి పేదరికాన్ని నిర్మూలించడానికి 'జీరో పావర్టీ - P4' కార్యక్రమం

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు




అమరావతిలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు సమాచార శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తదితరులు జీరో పావర్టీ-P4 లోగోను ఆవిష్కరించారు.

029 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను పేదరికం లేని రాష్ట్రంగా మార్చాలనే లక్ష్యంతో, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివారం నాడు స్వర్ణాంధ్ర 2047 దార్శనిక కార్యక్రమం కింద 'జీరో పావర్టీ - P4' కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం జనాభాలోని అత్యంత సంపన్నులైన 10% మందిని పేద కుటుంబాలలో అట్టడుగున ఉన్న 20% మందికి మద్దతు ఇవ్వడానికి ప్రోత్సహించడం ద్వారా, సమ్మిళిత వృద్ధిని పెంపొందించడానికి ప్రయత్నిస్తుంది.'P4' చొరవ ప్రభుత్వ-ప్రైవేట్-ప్రజల భాగస్వామ్యాన్ని సూచిస్తుంది, దీనిలో విరాళాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న సంపన్న వ్యక్తులను 'మార్గదర్శకులు' (మార్గదర్శకులు) గా నియమిస్తారు, అయితే నిరుపేద లబ్ధిదారులను 'బంగారు కుటుంబం' (బంగారు కుటుంబాలు) గా గుర్తిస్తారు. ప్రభుత్వం డిజిటల్ డాష్‌బోర్డ్‌ల ద్వారా పురోగతిని నిజ-సమయంలో ట్రాక్ చేయడానికి వీలు కల్పిస్తూ, ఒక ఫెసిలిటేటర్‌గా వ్యవహరిస్తుంది.ఈ ప్రారంభోత్సవంలో మాట్లాడుతూ, ఈ చొరవ పేదరిక నిర్మూలనలో గేమ్-ఛేంజర్‌గా ఉంటుందని మరియు ప్రపంచానికి ఒక నమూనాగా పనిచేస్తుందని శ్రీ నాయుడు విశ్వాసం వ్యక్తం చేశారు. “ఇప్పటివరకు, దాతృత్వ ప్రయత్నాలు వ్యక్తిగతమైనవి, మరియు ప్రభుత్వం కార్పొరేట్ సామాజిక బాధ్యత (CSR)ను ప్రవేశపెట్టింది. కానీ ఈ చొరవ ప్రత్యేకమైనది ఎందుకంటే ఇది మార్గదర్శులు మరియు బంగారు కుటుంబాలు మధ్య ప్రత్యక్ష పరస్పర చర్యకు సంస్థాగత వేదికను అందిస్తుంది, ”అని ఆయన అన్నారు బంగారు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం, కెరీర్ మార్గదర్శకత్వం, మార్గదర్శకత్వం మరియు సమగ్ర అభివృద్ధి సహాయం అందించడానికి మార్గదర్శులను ప్రోత్సహించడం




ఈ చౌరవ లక్ష్యం. "ఇప్పటివరకు, నా ఏ ప్రణాళిక విఫలమైంది లేదు. రేపటి నుండి, నా డాష్‌బోర్డ్ ద్వారా ప్రతి బంగారు కుటుంబ పురోగతిని ట్రాక్ చేయగలను. వచ్చే ఉగాది నాటికి, మేము పురోగతిని అంచనా వేస్తాము మరియు 2029 నాటికి, మార్గదర్శులు అన్ని బంగారు కుటుంబ సభ్యులను పేదరికం నుండి బయటకు తీసుకురావాలి" అని ఆయన అన్నారు.ప్రపంచ దృష్టాంతాలను హైలైట్ చేస్తూ, సంపదను కూడబెట్టిన తర్వాత సామాజిక సేవ వైపు మొగ్గు చూపిన బిల్ గేట్స్ మరియు వారెన్ బఫెట్ వంటి ప్రముఖ దాతలను శ్రీ నాయుడు ప్రస్తావించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బరోడాకు చెందిన మహారాజా సాయాజిరావు గైక్వాడ్ నుండి మద్దతు పొందడం, మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాం గణిత శాస్త్రజ్ఞుడు శివ సుబ్రమణ్యం అయ్యర్ మార్గదర్శకత్వం వహించడం మరియు రామకృష్ణ పరమహంస నుండి ప్రేరణ పొందిన స్వామి వివేకానంద వంటి భారతీయ చరిత్ర నుండి ఉదాహరణలను కూడా ఆయన ఉదహరించారు. "సమాజం అవసరంలో ఉన్నవారికి తిరిగి ఇవ్వాలి. సామాజిక మద్దతు ద్వారా ఎదిగిన వారు ఇప్పుడు




ఇతరులను ఉద్ధరించాలి" అని ఆయన నొక్కి చెప్పారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా ఈ కార్యక్రమంలో ప్రసంగిస్తూ, P4 యొక్క పరివర్తన స్వభావాన్ని నొక్కి చెప్పారు. “గత ప్రభుత్వం వ్యాపారాలలో వాటాలను కోరింది, అయితే ఈ ప్రభుత్వం వెనుకబడిన వారికి వారి స్వంత వృద్ధిలో వాటాలను ఇవ్వడానికి ప్రయత్నిస్తుంది. ఈ చొరవ కేవలం ఆర్థిక సహాయం గురించి మాత్రమే కాదు, ఒక రోజు మార్గదర్శులుగా మారగల స్వయం సమృద్ధిగల కుటుంబాలను సృష్టించడం గురించి. నిజమైన నాయకుడు తదుపరి ఎన్నికల గురించి మాత్రమే కాకుండా భవిష్యత్తు తరాల గురించి కూడా ఆలోచిస్తాడు. అందుకే మేము శ్రీ చంద్రబాబు నాయుడుతో నిలబడతాము, ”అని ఆయన అన్నారు.



పవర్ ఆఫ్ ఆర్టీఐ
RTI is Every Citizen Right
2023-2025 కొన్ని మధురస్మృతులు
SR 24
NEWS
Happy Birthday
Kommoju Ramesh
CHIEF EDITOR POWER OF RTI

# PAHALGAM TOURISM PLACES (INDIAN SWITHCHERLAND)





